## బండి ఇదేం భాష...

**వరంగల్ :** కేంద్ర మంత్రి బండి సంజయ్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం ముదిరింది. తన కుమారుడి దుస్తులపై విమర్శలు చేసిన కేటీఆర్ స్థాయి తన కుమారుడి కంటే తక్కువని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. కేసీఆర్ కుటుంబం అవినీతి ఆరోపణలు నిరూపించాలని సవాల్ విసిరారు. ఏబీఎన్ ఆంధ్రజ్యోతిపై దాడులను సహించేది లేదని హెచ్చరించారు. బీజేపీ అధ్యక్షుడు రామచంద్ర రావు సైతం బీఆర్ఎస్ నేతల తీరును ఖండించారు. మీడియాకు రక్షణ కల్పించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.కేటీఆర్ స్థాయి నా కుమారుడి కంటే తక్కువ అంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా మేడిపల్లి మండలంలో పర్యటించిన మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తన కుమారుడు ఖరీదైన దుస్తులు ధరించినందుకు బీఆర్ఎస్ పార్టీ



ప్రభాత సూర్య PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news
వేల రూ.5/ - పేజీలు : 8 బుధవారం 9 జూలై 2025 సంపుటి: 01, సంచిక : 63



విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
96667 32777
ప్రభాత సూర్య
www.suryaa.news



PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# ఉగ్రవాదంపై ఒక్కటే మాట

- ఆ భూతాన్నిఏమాత్రం సహించం
- దానిని ప్రోత్సహించే దేశాలకూ మేం వ్యతిరేకం
- భారత్, బ్రెజిల్ ప్రకటన
- అధ్యక్షునితో మోదీ చర్చలు
- పహల్గాం ఉదంతం తర్వాత భారత్‌కు సంఘీభావం తెలిపినందుకు బ్రెజిల్‌కు, దసిల్వాకు మోదీ ధన్యవాదాలు

# కోటా పెంచండి

- జేపీ నడ్డాకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- యూరియా సరఫరాపై కేంద్రమంత్రి నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వినతి
- యూరియా సకాలంలో సరఫరా కాకపోవడంతో ఇబ్బందులు
- జూలై కోటా ఇప్పటివరకు 29 వేల టన్నులే సరఫరా అయ్యింది
- కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తోనూ భేటీ
- పారిశ్రామిక కారిడార్‌ను ఏరో-డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని వినతి



**సూర్య న్యూస్ న్యూఢిల్లీ**

దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా కోటా పెంచాలని కేంద్ర ఆరోగ్య, సంక్షేమ, రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డాకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ అవసరాలకు కేటాయించిన యూరియాను సకాలంలో సరఫరా చేయాలని కోరారు. రెండురోజుల పర్యటనలో భాగంగా ఢిల్లీలో ఉన్న సీఎం.. మంగళవారం నడ్డాతో పాటు మరో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో వేర్వేరుగా వారి అధికారిక నివాసాల్లో భేటీ అయ్యారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు (క్రీడలు) ఏపీ జితేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, కేంద్ర పథకాల సమన్వయ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘు నందన్‌రావు ఆయన వెంట ఉన్నారు. కాగా యూరి యా, ఏరో%-%డిఫెన్స్ కారిడార్, వరంగల్ విమానాశ్రయా నికి ఆర్థిక సహాయం వంటి అంశాలపై ఇద్దరు మంత్రులతో వేర్వేరుగా సీఎం చర్చించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులకు నీరు వచ్చి, సాగు పనులు జోరుగా సాగుతున్నందున యూరియా సరఫరాలో ఆటంకాలు తలెత్తకుండా చూడాలని - మిగతా2లో

## రాజ్యాంగాన్ని మార్చేందుకు
# భాజపా ప్రయత్నం



- ప్రజల్లో ద్వేషాన్ని నింపి, మతం పేరిట సెంటిమెంటును రాజేసి పబ్బం గడుపుకోవాలని భాజపా కుట్ర పన్నుతోంది
- ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం అమానవీయ చర్యలకు పాల్పడింది
- మావోయిస్టులు చర్చకు సిద్ధమని ప్రకటించినా చలించలేదు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్

**సూర్య న్యూస్ హైదరాబాద్**

రాజ్యాంగాన్ని, చరిత్రను మార్చేందుకు భాజపా ప్రయత్నిస్తోందని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. పీసీసీ సంవిధాన్ బచావో కమిటీ ఛైర్మన్ డా.వినయ్‌కుమార్ అధ్యక్షతన మంగళవారం నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో రాజ్యాంగ పరిరక్షణపై సన్నాహక సమావేశం జరిగింది. ఇందులో మహేశ్‌కుమార్‌గౌడ్, ఎమ్మెల్సీలు కోదండరాం, అద్దంకి దయాకర్, విశ్రాంత జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, ప్రొ.హరగోపాల్, సామాజికవేత్త శాంతాసిన్హా, మాజీ ఎంపీ మధుయాస్కీగౌడ్, విద్యా కమిషన్ - మిగతా2లో



# సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు

- శ్రీశైలం ప్రాజెక్టు 4 గేట్లు ఎత్తి నీటి విడుదల
- దిగువకు 1.94 లక్షల క్యూసెక్కుల వరద
- సాగర్‌లో 171 టీఎంసీలకు చేరిన నిల్వలు..
- నిండుకుండలా మారిన శ్రీశైలం



## మీరూ వ్యోమగాములు కావొచ్చు.. చందమామపైనా నడవొచ్చు

- విద్యార్థులతో ముచ్చటించిన శుభాంశు శుక్లా
- ఐఎస్ఎస్ నుంచి హామ్ రేడియో ద్వారా 10 నిమిషాల పాటు ఈ సంభాషణ
- "నేను భూమికి తిరిగొచ్చాక మీకు మార్గనిర్దేశం చేస్తా
- మీలో చాలామంది భవిష్యత్‌లో వ్యోమగాములు కావొచ్చు



## ధ్వంసం చేస్తూ.. దిశ మార్చుకుంటూ

- వేగంగా దూసుకెళ్లే తొలి దేశవాళీ శతఘ్ని సిద్ధం
- గురిచూసి లక్ష్యాలను ఛేదించే అధునాతన శతఘ్ని విభాగంలో భారత్ మరో ఘనత
- తొలిసారిగా గరిష్టస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో దేశవాళీ శతఘ్నిని తయారు

## భాజపాకు అండగా నిలిచి.. అవకాశం ఇవ్వండి

### పోరాటాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి..

### రాష్ట్రంలో స్థిరపడ్డ ఏపీ ప్రజలకు రామచందర్‌రావు విజ్ఞప్తి



**సూర్య న్యూస్ హైదరాబాద్**

తెలుగువాళ్లు ఎక్కడున్నా ఒక్కటిగా ఉందామని, తెలంగాణలో స్థిరపడ్డ ఏపీ ప్రజలు రానున్న ఎన్నికల్లో భాజపాకు అండగా నిలిచి అధికారం చేపట్టే అవకాశం ఇవ్వాలని ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు రామచందర్‌రావు - మిగతా2లో

# 'పోలీస్' అభ్యర్థులపై కేసు చెల్లదు

## నిరసనకారులపై ఎఫ్ఐఆర్ కొట్టేసిన హైకోర్టు



**సూర్య న్యూస్ హైదరాబాద్**

పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ నిరసన చేపట్టిన అభ్యర్థులపై బంజారాహిల్స్ పోలీసులు నమోదు చేసిన క్రిమినల్ కేసు చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ వ్యవహారంలో కోర్టును ఆశ్రయించిన 10 మందికి ఊరటనిస్తూ వారిపై ఎఫ్ఐఆర్‌ను కొట్టేసింది. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ - మిగతా2లో

# హిడ్మా టార్గెట్‌గా ఆపరేషన్





- మావోయిస్టు కీలక నేత సమీపానికి వెళ్లగలిగిన భద్రతా దళాలు
- చివరి నిమిషంలో తప్పించుకున్న 'మోస్ట్ వాంటెడ్'?
- భద్రతా దళాల కన్నుగప్పి ఆయన తప్పించుకున్నట్టు సమాచారం.

**సూర్య న్యూస్ హైదరాబాద్**

మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు మడావి హిడ్మా అలియాస్ సంతోశ్ మ రోసారి వార్తల్లో నిలిచాడు. హిడ్మాను పట్టుకునేందుకు వేలాదిగా పోలీసు బలగాలు ఛత్తీస్‌గఢ్‌లోని ఇంద్రావతి నేషనల్ పార్క్‌ను 3 రోజులుగా గాలిస్తున్నాయి. అయితే భద్రతా దళాల కన్నుగప్పి ఆయన తప్పించుకున్నట్టు సమాచారం. మడావి హిడ్మాతో పాటు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్ వన్ కమాండర్ బార్సే దేవా ఎక్కడ ఉన్నారనే అంశంపై కచ్చితమైన సమాచారం తమకు లభించిందని, వారి కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని బస్తర్ రేంజ్ ఐజీ సుందర్‌రాజ్ ఆదివారం ప్రకటించారు. ఆయుధాలు - మిగతా2లో


# హిడ్మా టార్గెట్‌గా ఆపరేషన్

-మొదటిపేజీ తరువాయి

వదిలేసి లొంగిపోవాలని కూడా మావోయిస్టులకు ఆయన సూచన చేశారు.
ఐజీ నుంచి ప్రకటన వెలువడ్డాక ఇంద్రావతి నేషనల్ రిజర్వ్ పార్క్‌లో గాలింపు చర్యలు ముమ్మరంగా సాగాయి. మరోవైపు ఇంద్రావతి నేషనల్ పార్క్‌లో జరుగుతున్న కూంబింగ్, ఫైరింగ్ ఆపేయాలని ప్రొఫెసర్ హరగోపాల్ డిమాండ్ చేశారు. దీంతో మంగళవారం ఈ ఆపరేషన్‌కు సంబంధించి కీలక సమాచారం వెలువడుతుందనే అంచనాలు నెలకొన్నాయి.

**పది రోజులుగా గాలింపు..**

మావోయిస్టు అగ్రనేతలు ఎక్కడున్నారు.. వారి కదలికలు ఎలా ఉన్నాయనే దానిపై పోలీస్ ఇంటెలిజెన్స్ విభాగం తీవ్రంగా శ్రమిస్తోంది. ఇందుకోసం మానవ వనరులతోపాటు ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తోంది. ఈ క్రమాన అనేక మంది అగ్రనేతలకు సంబంధించిన జాడ తెలిసిన వెంటనే కూంబింగ్ మొదలుపెట్టారు. మావోలకు పట్టున్న ప్రాంతాల నుంచి వారిని బయటకు రప్పించేలా వ్యూహాత్మకంగా సెర్చ్ ఆపరేషన్లు చేపట్టారు. భద్రతా దళాలకు ప్రతికూల పరిస్థితులు తక్కువగా ఉండే చోటుకు మావోలు వచ్చాక కూంబింగ్ తీవ్రతరం చేశారు. ఈ ఏడాది అగ్రనేతలు చనిపోయిన ఎదురుకాల్పుల్లో ఈ తరహా వ్యూహాలనే ఎక్కువగా అమలు చేసినట్టు సమాచారం. ఇదే మాదిరి మడావి హిడ్మా, బార్సే దేవా విషయంలోనూ పది రోజుల కిందట ఆపరేషన్ మొదలైనట్టు తెలుస్తోంది.
హిడ్మా ప్రధాన అనుచరుడి ఎన్‌కౌంటర్ తర్వాత... గత నెల చివరి వారంలో హిడ్మా జాడపై పోలీసులకు కీలక సమాచారం అందినట్టు తెలుస్తోంది. అయితే భద్రతా దళాలు లక్ష్యంగా అంబూష్ దాడులు చేయడంలో హిడ్మాకు ఉన్న ట్రాక్ రికార్డును దృష్టిలో ఉంచుకొని తొందరపడలేదని సమాచారం. ముందు జాగ్రత్తలో భాగంగా సెర్చ్ ఆపరేషన్‌ను రహస్యంగా





కాకుండా బహిరంగపరిచారనే వాదనలు వినిపిస్తున్నాయి. జూన్ 29, 30వ తేదీల్లో 'భద్రతా దళాల రాడార్‌లో హిడ్మా.. ఏ క్షణమైనా దాడి జరగొచ్చు'అంటూ సోషల్ మీడియాలో జోరుగా సాగిన ప్రచారం ఆ ముందు జాగ్రత్తలో భాగమేనని తెలుస్తోంది. ఆ తర్వాత 'ఇంద్రావతి'ప్రాంతంలో ఈనెల 5న జరిగిన ఎదురు కాల్పుల్లో ఒక మావోయిస్టు చనిపోయాడు. సదరు వ్యక్తి మావోయిస్టు హిడ్మా ప్రధాన అనుచరుల్లో ఒకరని, పీఎల్‌జీఏ కంపెనీ%–%1లో స్నైపర్‌గా పని చేసేవాడని రెండు రోజుల తర్వాత బయటపడింది. దీంతో హిడ్మా బస చేసిన స్థావరం దగ్గరికి చేరినట్టుగా భద్రతా దళాలు అంచనా వేసి, గాలింపును మరింత ఉధృతం చేశాయి. ఈనెల 6 నుంచి 8 వరకు ఆ ప్రాంతంలో జల్లెడ పట్టినా హిడ్మా, దేవాల జాడ దొరకలేదు. వర్షాల కారణంగా చిక్కబడిన అడవి, కురుస్తున్న వర్షాలు, పొంగుతున్న వాగులు సైతం భద్రతా దళాల వేగానికి ప్రతిబంధకంగా మారినట్టు సమాచారం. ఇదే సమయాన యాంటీ నక్సల్స్ ఆపరేషన్‌లోని టీమ్‌ల కన్నుగప్పి హిడ్మా తప్పించుకున్నట్టు తెలుస్తోంది.

# సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు

హైదరాబాద్

నాగార్జునసాగర్ జలాశయంలో గంటగంటకు నీటిమట్టం పెరుగుతోంది. శ్రీశైలం ప్రాజెక్టు నాలుగు గేట్లు ఎత్తడంతో వరద సాగర్ వైపు పరుగులు తీస్తోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలతో శ్రీశైలం జలాశయానికి నిలకడగా వరద కొనసాగుతోంది. మంగళవారం ఉదయం 6 గంటలకు 1,53,672 క్యూసెక్కుల వరద ఉండగా, జలాశయంలో నీటి నిల్వలు 881 అడుగుల్లో 196.56 టీఎంసీలకు చేరాయి. జలాశయం గరిష్ట నీటిమట్టం 885 అడుగులు, గరిష్ట నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా, నిల్వలు 199 టీఎంసీలకు చేరడంతో మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ప్రాజెక్టు 4 గేట్లను 10 అడుగుల మేర ఎత్తి 1,06,976 క్యూసెక్కుల వరదను కిందకి విడుదల చేశారు. అయితే మంగళవారం రాత్రి 8 గంటల సమయానికి శ్రీశైలం జలాశయానికి వరద ప్రవాహం 1.86 లక్షల క్యూసెక్కులకు పెరిగింది. నీటి మట్టం 882.2 అడుగులకు పెరిగింది. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ ద్వారా 20 వేల క్యూసెక్కులను ఏపీ, కల్వకుర్తి లిఫ్టు ద్వారా తెలంగాణ 1600 క్యూసెక్కులను తరలించుకుంటున్నాయి. మొత్తం 1.94 లక్షల క్యూసెక్కులు దిగువకు విడుదలవుతున్నాయి.

**ఎగువ నుంచి స్థిరంగా వరద**

ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌లలోకి వరద ప్రవాహం స్థిరంగా కొనసాగుతోంది. ఆల్మట్టి డ్యామ్‌లోకి 1.08 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. లక్షా 15 వేల క్యూసెక్కులను దిగువకు వదులుతున్నారు.
నారాయణపూర్ డ్యామ్‌లోకి 1.14 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. 1.17 లక్షల క్యూసెక్కులు కిందకు



వదిలేస్తున్నారు. దాని దిగువన తెలంగాణలో ఉన్న జూరాల ప్రాజెక్టులోకి 1.25 లక్షల క్యూసెక్కులు చేరుతుండగా.. గరిష్ట నిల్వ సామర్థ్యం 9.66 టీఎంసీలకు గానూ 7.95 టీఎంసీలను నిల్వ చేస్తూ 1.26 లక్షల క్యూసెక్కులను గేట్లు, విద్యుత్ కేంద్రం ద్వారా దిగువకు వదులుతున్నారు. మరోవైపు తుంగభద్రలో వరద ఉధృతి కొనసాగుతోంది. డ్యామ్‌లోకి 52 వేల క్యూసెక్కుల నీరు చేరుతుండగా.. 61 వేల క్యూసెక్కులు దిగువకు వదిలేస్తున్నారు. జూరాల, తుంగభద్ర నుంచి విడుదల చేస్తున్న వరద శ్రీశైలం ప్రాజెక్టులోకి వచ్చి చేరుతుండడంతో జలాశయం వేగంగా నిండిపోయింది.
శ్రీశైలం ప్రాజెక్టు నుంచి నాగార్జునసాగర్‌కు 1.94 లక్షల క్యూసెక్కుల వరద వస్తుండటంతో నిల్వలు క్రమంగా పెరుగుతున్నాయి. నీటిమట్టం 531.9 అడుగులకు చేరింది. సాగర్ గరిష్ట నిల్వ సామర్థ్యం 312.05 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 171.88 టీఎంసీలకు చేరింది. వరదలు ఇలానే నిలకడగా కొనసాగితే మరోవారం రోజుల్లో సాగర్ నిండే అవకాశం ఉంది.

# కోటా పెంచండి..

-మొదటిపేజీ తరువాయి

కేంద్ర మంత్రి నడ్డాను రేవంత్ కోరారు. వర్షాకాలం సీజన్‌కు సంబంధించి ఏప్రిల్%–%జూన్ మాసాల మధ్య 5 లక్షల మెట్రిక్ టన్నులకు గాను కేవలం 3.07 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే సరఫరా చేశారని తెలిపారు. జూలైలో దేశీయంగా ఉత్పత్తి అయిన యూరియా 63 వేల టన్నులు, విదేశాల నుంచి దిగుమతి అయిన యూరియా 97 వేల మెట్రిక్ టన్నులు రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉండగా.. కేవలం 29 వేల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే సరఫరా చేయడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. దేశీయంగా ఉత్పత్తి అవుతున్న యూరియా కోటాను పెంచాలని కోరారు. యూరియా సరఫరాకు సంబంధించి రైల్వే శాఖ తగిన రేక్‌లు కేటాయించడం లేదని, వాటి సంఖ్య పెంచాలని విజ్ఞప్తి చేశారు.

**ఏరో%–%డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయండి**

హైదరాబాద్ ఆదిభట్లలో అత్యున్నతమైన మౌలిక వసతులతో ప్రత్యేక రక్షణ, ఏరోస్పేస్ పార్కును తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు ముఖ్యమంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్%–%బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌ను ఏరో%–%డిఫెన్స్ కారిడార్‌గా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. 'పెట్టుబడులకు సిద్ధంగా ఉన్న వంద ప్లగ్ అండ్ ప్లే పారిశ్రామిక పార్కుల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలు సమర్పిస్తాం. కేంద్ర ప్రభుత్వం వాటికి మద్దతుగా నిలవాలి. జహీరాబాద్ ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ అభివృద్ధికి జాతీయ పారిశ్రామిక కారిడార్ అభివృద్ధి, అమలు ట్రస్ట్ (ఎన్ఐసీడీఐటీ) ఆమోదించిన



రూ.596.61 కోట్లను త్వరగా విడుదల చేయాలి. స్మార్ట్ సిటీకి అవసరమైన నీటి సరఫరా, విద్యుత్, ఇతర వసతుల కల్పనకు ఆర్థిక సహాయం చేయాలి. హైదరాబాద్%–%వరంగల్ పారిశ్రామిక కారిడార్‌లో భాగంగా వరంగల్ విమానాశ్రయానికి నిధులు మంజూరు చేయాలి..'అని కోరారు. హైదరాబాద్%–%విజయవాడ పారిశ్రామిక కారిడార్ ఫీజబిలిటీపై అధ్యయనం చేస్తున్నట్లు తెలిపారు.

## రాజ్యాంగాన్ని మార్చేందుకు భాజపా ప్రయత్నం

-మొదటిపేజీ తరువాయి

ఛైర్మన్ ఆకునూరి మురళి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ... "ప్రజల్లో ద్వేషాన్ని నింపి, మతం పేరిట సెంటిమెంటును రాజేసి పబ్బం గడుపుకోవాలని భాజపా కుట్ర పన్నుతోంది. ఆపరేషన్ కగార్ పేరిట కేంద్రం అమానవీయ చర్యలకు పాల్పడింది. మావోయిస్టులు చర్చకు సిద్ధమని ప్రకటించినా చలించలేదు" అని విమర్శించారు. ఈ సందర్భంగా విశ్రాంత జస్టిస్ సుదర్శన్‌రెడ్డి... సోషలిజం, సెక్యులరిజంపై ప్రసంగించడంతోపాటు రాజ్యాంగ రూపకల్పన, దాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. ప్రొ.హరగోపాల్ మాట్లాడుతూ... "ఇటీవల గోవాలో జరిగిన ఆర్ఎస్ఎస్ సమావేశంలో మూడు రకాల తీర్మానాలు చేశారు. తొలిరోజు డెమోక్రసీ వద్దన్నారు. రెండోరోజు రాజ్యాంగం వద్దన్నారు. మూడోరోజు భారత దేశ పరిస్థితులు, సంస్కృతి, సంప్రదాయాలకు అనుగుణంగా నూతన రాజ్యాంగం రాయాలి" అని తీర్మానాలు చేశారన్నారు.

## భాజపాకు అండగా నిలిచి.. అవకాశం ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

కోరారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికై శ్రీవారి దర్శనార్థం విచ్చేసిన ఆయనకు పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతిలోని ఓ హోటల్‌లో సన్మాన సభ ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ తమ పార్టీలో సాధారణ కార్యకర్త కూడా అత్యున్నత స్థానానికి చేరే అవకాశం ఉందన్నారు.

**పోరాటాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలి..**

హైదరాబాద్: భాజపా సిద్ధాంతాలను, కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో పార్టీ అధికార ప్రతినిధులదీ కీలకపాత్ర అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లో రాష్ట్ర అధికార ప్రతినిధులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. పార్టీ చేపట్టే కార్యక్రమాలతోపాటు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై భాజపా పోరాటాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

## 'పోలీస్' అభ్యర్థులపై కేసు చెల్లదు

-మొదటిపేజీ తరువాయి

(ఐసీసీసీ) వద్ద ఆందోళనకు దిగినందుకు బంజారాహిల్స్ పోలీసులు 2023 ఫిబ్రవరి 3న 16 మందిపై కేసు నమోదు చేశారు. అయితే ఈ కేసును కొట్టేయాలని కోరుతూ రంగారెడ్డి జిల్లా సరూర్‌నగర్‌కు చెందిన కొంగరి మహేశ్ సహా పలువురు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. ఐసీసీసీ భమునం సమీపంలో 16 మంది చట్టవిరుద్ధంగా సమావేశమై అనుమతి లేకుండా ప్రాంగణంలోకి ప్రవేశించడానికి ప్రయత్నించారని ప్రభుత్వ న్యాయువాది వాదనలు వినిపించారు. రోడ్డుపై నినాదాలు చేస్తూ ట్రాఫిక్‌ను అడ్డుకున్నారన్నారు. అందువల్ల దర్యాప్తును కొనసాగించేలా పిటిషన్‌ను కొట్టేయాలని కోరారు. అనంతరం పిటిషనర్ల తరఫు న్యాయువాది వాదిస్తూ పరుగు పందెం, లాంగ్ జంప్, షాట్‌పుట్ విభాగాల్లో అప్పటి వరకు ఉన్న కొలతులను మార్చి, పెంచారని ఆరోపిస్తూ శాంతియుతంగా అభ్యర్థులు నిరసనకు దిగారన్నారు. వారు చట్ట ఉల్లంఘనకు పాల్పడలేదని.. పోలీసులు తప్ప స్వతంత్రులెవరూ సాక్షులుగా వాంగ్మూలం ఇవ్వలేదని చెప్పారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఇది చట్ట ప్రక్రియను దుర్వినియోగం చేయడమేనని పేర్కొంటూ 10 మంది పిటిషనర్లపై కేసును రద్దు చేస్తూ తీర్పునిచ్చారు. అయితే పిటిషనర్లకు మాత్రుమే ఈ ఊరట లభిస్తుందని.. మిగతా వారిపై దర్యాప్తు కొనసాగుతుందని స్పష్టం చేశారు

## న్యాస్ సర్వేలో రాష్ట్రానికి మెరుగైన స్థానం



తెలంగాణలో పాఠశాల విద్య కొంత మెరుగుపడిందని రాష్ట్రీయ సర్వేక్షణ్–ఫరఖ్–2024 (న్యాస్) జాతీయ సర్వేలో తేలింది. ప్రాథమిక విద్యలో 2021లో దేశంలో 36వ స్థానంలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు 26వ స్థానానికి ఎగబాకింది. ఆరో తరగతిలో 26వ స్థానం, తొమ్మిదో తరగతిలో 17వ స్థానాన్ని దక్కించుకుంది. 6, 9 తరగతుల్లో ఆంధ్రప్రదేశ్ కంటే మెరుగైన ప్రతిభను కనబరిచింది. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలు అంచనా వేసేందుకు కేంద్ర ప్రభుత్వ సంస్థ ఎన్సీఈఆర్టీ ప్రతి మూడేళ్లకు ఒకసారి జాతీయ స్థాయిలో సర్వే నిర్వహిస్తుంది. గతంలో దీన్ని నేషనల్ అచీవ్‌మెంట్ సర్వేగా పిలిచేవారు. 2024లో రాష్ట్రీయ సర్వేక్షణ–ఫరఖ్ పేరుతో సర్వే నిర్వహించారు. ఫరఖ్ అంటే.. 'పెర్ఫార్మెన్స్, అసెస్‌మెంట్, రివ్యూ, అనాలిసిస్, నాలెడ్జ్, హొలిస్టిక్, డెవలప్‌మెంట్'. దేశవ్యాప్తంగా 781 జిల్లాల్లో 74,229 పాఠశాలల్లోని 3, 6, 9 తరగతులకు చెందిన 21,15,022 మంది విద్యార్థులకు ఈ సర్వేలో భాగంగా పలు పరీక్షలు నిర్వహించారు. తెలంగాణవ్యాప్తంగా 33 జిల్లాల్లో 3,342 స్కూళ్ల నుంచి లక్ష మంది విద్యార్థులు ఈ సర్వేలో పాల్గొన్నారు. భాష, గణితం, సైన్స్, సోషల్, పరిసరాల విజ్ఞానం పాఠ్యాంశాలకు సంబంధించి ఐచ్ఛిక ప్రశ్నలు ఇచ్చారు. మూడో తరగతిలో 45, ఆరో తరగతిలో 51, తొమ్మిదిలో 60 ప్రశ్నలు ఇచ్చారు.


**10 పాయింట్లు మెరుగు**

న్యాస్ సర్వే–2021లో జాతీయ సగటు కన్నా మన విద్యార్థులు తక్కువ స్కోర్ నమోదు చేశారు. ఈ సారి పరిస్థితి మెరుగైంది. మూడేళ్ల క్రితం చేపట్టిన సర్వేలో 3, 5, 8 తరగతుల విద్యార్థులకు సామర్థ్య పరీక్ష నిర్వహించారు. ఈసారి 3, 6, 9 తరగతులకు నిర్వహించారు. 3వ తరగతి భాష, మేథమెటిక్స్‌లో ఈసారి 10 పాయింట్ల మేర పురోగతి ఉందని విద్యాశాఖ తెలిపింది. ప్రభుత్వ స్కూళ్లు ఈసారి ప్రైవేటు సంస్థలతో పోటీగా మెరుగైన ఫలితాలు కనబరిచాయి. 3వ తరగతిలో అత్యధిక సామర్థ్యం కనబరిచిన జిల్లాలుగా వనపర్తి 14, జనగాం 16వ స్థానంలో నిలిచాయి. 6వ తరగతిలో జనగాం 35వ స్థానంతో అత్యధిక సామర్థ్యం కనబరిచన జాబితాలో ఉంది. ములుగు 47వ స్థానంతో అతి తక్కువ సామర్థ్యం గల జాబితాలో చేరింది. 9వ తరగతిలో జనగాం 33వ స్థానంలో అత్యధిక సామర్థ్యం గల జాబితాలో చేరింది. అతి తక్కువ సామర్థ్యం ఉన్న జాబితాలో ఈ తరగతిలో తెలంగాణ జిల్లాలేవీ లేవు. దేశవ్యాప్తంగా భాషలో 64 శాతం, మేథ్స్‌లో 60 శాతం మంది సామర్థ్యం కనబరిచారు. అమెరికా సహా ప్రపంచవ్యాప్తంగా 49 శాతం మాత్రమే సామర్థ్య పరీక్షలో ప్రతిభ ఉన్నట్టు సర్వే పేర్కొంది.

# ఉగ్రవాదంపై ఒక్కటే మాట

బ్రసీలియా

ఉగ్రవాదంపై భారత్, బ్రెజిల్ సంయుక్త సమరనాదం చేశాయి. "ఉగ్రవాదాన్ని సహించబోం. ఆ భూతంపై పోరులో మాది ఒకే బాట, ఒకే మాట. ఈ విషయంలో ద్వంద్వ ప్రమాణాల మాటే లేదు. ఒకే విధానంతో ముందుకెళ్తాం" అని బ్రిక్స్ వేదికగా ప్రకటించాయి. ప్రధాని నరేంద్ర మోదీ బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డసిల్వాతో మంగళవారం ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఉగ్రవాదంపై భారత్, బ్రెజిల్ ఆలోచనాధోరణి ఒకేలా ఉందంటూ వారు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. పహల్గాం ఉదంతం తర్వాత భారత్‌కు సంఘీభావం తెలిపినందుకు బ్రెజిల్‌కు, డసిల్వాకు మోదీ ధన్యవాదాలు తెలిపారు.



**విస్తృతాంశాలపై చర్చలు**

వాణిజ్యం, అంతరిక్షం, పునరుత్పాదక ఇంధనం, ఆహారం, ఇంధన భద్రత, మౌలికవసతుల అభివృద్ధి, డిజిటల్ ప్రజా వసతులు, రక్షణ, భద్రత, ఆరోగ్యం, ఫార్మాసూటికల్స్, సంస్కృతి, ఇరుదేశాల ప్రజల మధ్య సత్సంబంధాలు తదితర కీలకాంశాలపై మోదీ, డసిల్వా లోతుగా చర్చించారు. కీలకమైన ఖనిజాలు, అధునాతన, నూతన సాంకేతికతలు, కృత్రిమ మేధ, సూపర్ కంప్యూటర్ల అంశాల్లోనూ సహకారం పెంపొందించుకోవడంపై చర్చించారు. 12 బిలియన్ డాలర్లుగా ఉన్న వార్షిక ద్వైపాక్షిక వాణిజ్యాన్ని ఐదేళ్లలో 20 బిలియన్ డాలర్లకు పెంచుకోవాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఇంధనం, వ్యవసాయం, డిజిటల్ రూపాంతరీకరణ, ఉగ్రవాదంపైపోరుపై సంయుక్త సహకారం కోసం ఆరు ఒప్పందాలు కుదుర్చుకున్నారు.

**కార్నివాల్.. ఫుట్‌బాల్.. సాంబా**

"భారత్, బ్రెజిల్ సంబంధాలు కార్నివాల్‌లాగా వర్ణరంజితంగా ఉండాలి. ఫుట్‌బాల్ క్రీడలాగా స్ఫూర్తిదాయకంగా ఉండాలి. సాంబా నృత్యంలాగా ఇరుదేశాల ప్రజల హృదయాలను రంజింపజేయాలి. ఇరుదేశాల వీసా కేంద్రాల వద్ద పొడవాటి క్యూ వరసలు మాయమయ్యేలా వీసాప్రాసెసింగ్ వేగంగా జరగాలి. అన్నింటా అదే స్ఫూర్తి కనపడాలి" అని మోదీ అన్నారు. పశ్చిమాసియా ఎక్కడైనా సరే, వివాదాలకు చర్చలు, సంప్రదింపులతో పరిష్కారాలు కనుగొనాలన్నారు. "బ్రెజిల్‌తో రక్షణ రంగ ఒప్పందం అనేది ఇరుదేశాల మధ్య లోతైన పరస్పర విశ్వాసానికి ప్రతీక. రక్షణరంగ పరిశ్రమల మధ్య మరింత అనుసంధానం కోసం కృషిచేస్తాం. వ్యవసాయం, పశు సంవర్ధనలో రెండు దేశాల మధ్య దశాబ్దాలుగా సహకారం ఉంది. ఇప్పుడు వ్యవసాయ రంగ పరిశోధన, ఆహార శుద్ధి రంగాలకూ దీనిని విస్తరిస్తాం. ఆరోగ్యరంగంలోనూ పరస్పర సహకారం అందించుకుంటాం. పర్యావరణం, శుద్ధ ఇంధనం అనేవి రెండు దేశాలకూ కీలకమే. నేటి ఒప్పందాలు మా హరిత లక్ష్యాలను నెరవేరుస్తాయి. యూపీఐ చెల్లింపు వ్యవస్థను బ్రెజిల్‌లోనూ అందుబాటులోకి రావడానికి ప్రయత్నిస్తాం. ఆయుర్వేదం, భారత సంప్రదాయ వైద్యం సైతం బ్రెజిల్‌కు చేరువచేస్తాం" అని మోదీ అన్నారు.

**మోదీకి అత్యున్నత పౌర పురస్కారం**

మోదీకి బ్రెజిల్ అత్యున్నత పౌర పురస్కారం 'ది గ్రాండ్ కాలర్ ఆఫ్ ది నేషనల్ ఆర్డర్ ఆఫ్ ది సదరన్ క్రాస్' లభించింది. బ్రెజిల్ అధ్యక్షుడు డసిల్వా ఆయనకు పురస్కారాన్ని ప్రదానం చేశారు. ఈ అవార్డును అధ్యక్షుడు స్వయంగా మోదీ మెడలో వేశారు. ఈ సందర్భంగా డసల్వా, మోదీ కరచాలనం, తర్వాత ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నారు. " నాకీ అవార్డ్ దక్కడం ఎంతో గర్వంగా, ఉద్వేగంగా ఉంది. ఇది నాకు మాత్రమేకాదు 140 కోట్ల భారతీయులకు దక్కిన పురస్కారం" అని మోదీ సంయుక్త ప్రకటన వేళ వ్యాఖ్యానించారు. 2014 మేలో ప్రధాని అయ్యాక మోదీకి ఇలా విదేశాల్లో మొత్తంగా 26 అత్యున్నత పౌరపురస్కారాలు లభించాయి.

# సీఎంగా డీకే శివకుమార్?

బెంగళూరు: కర్ణాటక కాంగ్రెస్ రాజకీయం రసకందాయంలో పడింది. డిప్యూటీ సీఎంగా ఉన్న డీకే శివకుమార్‌ను సీఎంను చేయాలంటూ అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలు బాంబు పేల్చారు. రాష్ట్రంలో ఎక్కువ శాతం మంది ఎమ్మెల్యేలు డీకేఎస్ వెంట ఉన్నారంటూ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేసిన వ్యాఖ్యలు చర్చాంశనీయంగా మారాయి. ఈ క్రమంలో డీకేఎస్ సైతం హస్తినలో పర్యటించడం.. రాష్ట్రంలో సీఎం, డిప్యూటీ సీఎం పదవుల్లో పెనుమార్పులు చోటు చేసుకోనున్నాయనే ఊహాగానాలు ఊపందుకున్నాయి. ఎందుకంటే?





2023లో కర్ణాటకలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సిద్ధరామయ్యకు సీఎం పదవి, డీకేఎస్‌కు డిప్యూటీ సీఎం పదవి కట్టబెట్టింది. ఆ సమయంలో పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయంపై డీకేఎస్ వర్గం అంతర్గతంగా అసంతృప్తిని వ్యక్తం చేసింది. పైకి మాత్రం సిద్ధరామయ్య 2.5 సంవత్సరాలు, తర్వాత డీకే శివకుమార్ సీఎం అయ్యేలా ఒప్పందాలు జరిగాయంటూ ప్రచారం చేసింది. ఇప్పుడు ఆ 2.5 సంవత్సరాల గడువు సెప్టెంబర్‌లో ముగియనుండటంతో, డీకే శివకుమార్ మద్దతు దారులు మళ్లీ ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారు. ఈ క్రమంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సీపీ యోగేశ్వర్ మాట్లాడుతూ.. 'అవును, చాలా మంది ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌ను సీఎం చేయాలని కోరుతున్నారు. మా జిల్లా ప్రజలు కూడా అదే అభిప్రాయంతో ఉన్నారు' అని చెప్పారు. మరో ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ మరో అడుగు ముందుకు వేసి రాష్ట్రంలోని 100 మందికి పైగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు డీకే శివకుమార్‌కు మద్దతుగా ఉన్నారు అని పునరుద్ఘాటించారు.

**ప్రతి ఒక్కరికీ ఆశ ఉండొచ్చు**

కర్ణాటక రాజకీయంపై ఇప్పటికే ఆ పార్టీ అధికార ప్రతినిధి రణదీప్ సూర్జేవాలా కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రతి ఒక్కరికీ ఆశ ఉండొచ్చు. కానీ పార్టీ నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు . గతంలో ఇదే వివాదాన్ని పరిష్కరించేందుకు పార్టీ అధిష్టానం రణదీప్ సూర్జేవాలాను మధ్యవర్తిగా వ్యవహరించారు.

**అధిష్టానం నిర్ణయమే శిరోధార్యం**

మరోవైపు తనని సీఎంను చేయాలంటూ పలువురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేస్తున్న డిమాండ్లపై డీకే శివకుమార్ స్పందించారు. నా కోసం మాట్లాడమని నేను ఎవరికీ చెప్పలేదు. పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా నాకు అది శిరోధార్యమని స్పష్టం చేశారు. పార్టీ అధిష్టానం మాత్రం సిద్ధరామయ్యను మార్చే ఉద్దేశం లేదని అధికారికంగా ఆయనను మార్చే ఉద్దేశం లేదని స్పష్టం చేసింది. సిద్ధరామయ్యను కొనసాగించాలనే వైఖరిలోనే ఉంది. కానీ డీకే శివకుమార్ వర్గం నుంచి వచ్చే ఒత్తిడి, ఎమ్మెల్యేల మద్దతు,2028 ఎన్నికల దృష్ట్యా పార్టీ తన నిర్ణయాన్ని మార్చుకుంటుందేమోనని డీకే వర్గం భావిస్తోంది. మరి ముందుముందు ఏమవుతుందో చూడాలి మరి

# బెల్‌కు ట్రంప్ అర్హతలివే

వాషింగ్టన్ డీసీ: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు నోబెల్ శాంతి బహుమతిని ఇవ్వాలంటూ ఆయన మద్దతుదారులు, నమ్మకస్తులైన చట్టసభ సభ్యులు చాలాకాలంగా కోరుతూ వస్తున్నారు. ఇందుకు అనుగుణంగా వారు తమ నామినేషన్లను కూడా సమర్పించారు. ఇదే సమయంలో ట్రంప్ తనకు ఈ ప్రతిష్టాత్మ అవార్డు అందకపోవడంపై విచారం వ్యక్తం చేస్తున్నారంటూ పలు వార్తలు కూడా వినిపించాయి. తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు నోబెల్ బహుమతి కమిటీకి అధ్యక్షుడు ట్రంప్‌ను నామినేట్ చేస్తూ ఒక లేఖ రాశారు. శాంతిని నెలకొల్పడంలో ట్రంప్ తన పాత్రను సమర్థవంతంగా నిర్వహించినందుకు ఆయనను నామినేట్ చేస్తున్నట్లు నెతన్యాహు ఆ లేఖలో పేర్కొన్నారు. సోమవారం వైట్ హౌస్‌లో జరిగిన విందు కార్యక్రమంలో నెతన్యాహు తాను బహుమతి కమిటీకి పంపిన నామినేషన్ లేఖ కాపీని కూడా మీడియాకు అందజేశారు. 'అధ్యక్షుడు ట్రంప్ ఇప్పటికే ఎన్నో ఘనమైన పురస్కారాలను, అవార్డులను అందుకున్నారు. ఇరు దేశాల మధ్య ఆయన శాంతిని నెలకొల్పారు. అందుకే నోబెల్ బహుమతి కమిటీకి ఆయనను నామినేట్ చేస్తూ లేఖ పంపాను. దీనిలో ఈ పురస్కారానికి అధ్యక్షుడు ట్రంప్ అర్హుడని తెలియజేశాను' అని నెతన్యాహు పేర్కొన్నారు. మిడిల్ ఈస్ట్‌లో శాంతిభద్రతలు నెలకొల్పేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నాలను నెతన్యాహు ఆ లేఖలో ప్రశంసించారు. ట్రంప్ నాయకత్వం, న్యాయమైన లక్ష్యం కోసం చేస్తున్న ప్రయత్నాలు ఎంతో గొప్పవి. మధ్యప్రాచ్యంలో ఆయన శాంతిభద్రతలకు చేస్తున్న ప్రయత్నాలను ఇజ్రాయెలీయులకే కాకుండా పలు వురు అభినందిస్తున్నారన్నారని నెతన్యాహు పేర్కొన్నారు. చాలా కాలంగా తనను తాను శాంతి దూతగా అభివర్ణించుకుంటున్న ట్రంప్ తాజాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు నామినేషన్ చూసి సంబరపడ్డారు. ఈ సందర్భంగా నెతన్యాహుకు కృతజ్ఞతలు చెబుతూ, ఇది చాలా అర్థవంతమైనదని పేర్కొన్నారు. కాగా ఇప్పటివరకూ ముగ్గురు అమెరికా అధ్యక్షులు నోబెల్ శాంతి బహుమతిని అందుకున్నారు. 1906లో థియోడర్ రూజ్‌వెల్ట్, 1919లో వుడ్రో విల్సన్, 2009లో బరాక్ ఒబామా ఈ పురస్కారాన్ని స్వీకరించారు.



## మీరూ వ్యోమగాములు కావొచ్చు.. చందమామపైనా నడవొచ్చు



దిల్లీ

భూమికి 400 కిలోమీటర్ల ఎత్తులోని అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో విధులు నిర్వర్తిస్తున్న భారత వ్యోమగామి శుభాంశు శుక్లా.. మంగళవారం విద్యార్థులతో ముచ్చటించారు. ఐఎస్ఎస్ నుంచి హామ్ రేడియో ద్వారా 10 నిమిషాల పాటు ఈ సంభాషణ సాగింది. షిల్లాంగ్‌లోని నార్త్ఈస్ట్ స్పేస్ అప్లికేషన్స్ సెంటర్ (ఎన్ఈఎస్ఏసీ)కు వచ్చిన మేఘాలయ, అస్సాంలోని ఏడు పాఠశాలలకు చెందిన చిన్నారులతో ఆయన మాట్లాడారు. వీరు శుక్లాకు 20 ప్రశ్నలను సంధించారు. ఐఎస్ఎస్‌లో ఆయన అనుభవాలు, వ్యోమగామిగా పొందిన శిక్షణ, రోదసిలో ఆరోగ్యంగా ఉండటం తదితరాల గురించి ఆరా తీశారు. "నేను భూమికి తిరిగొచ్చాక మీకు మార్గనిర్దేశం చేస్తా. మీలో చాలామంది భవిష్యత్‌లో వ్యోమగాములు కావొచ్చు. కుతూహలాన్ని కలిగి ఉండండి. కష్టపడి పనిచేయండి. ఆత్మవిశ్వాసాన్ని కలిగి ఉండండి. మీలో కొందరు చందమామపై నడుస్తారు కూడా" అని పేర్కొన్నారు. అంతరిక్ష కేంద్రంలో జీవనం సూర్యకాంతి ఆధారంగా సాగదని చెప్పారు. "మేం సూర్యుడి ప్రకారం నడుచుకోం. ఐఎస్ఎస్‌లో నిత్యం 16 సూర్యోదయాలు, సూర్యాస్తమయాలను చూస్తుంటాం. అందువల్ల మా చర్యలకు సూర్యకాంతి ప్రామాణికం కాదు. గ్రీన్‌విచ్ సమయానికి అనుగుణంగా సెట్ చేసిన ఒక గడియారం ఆధారంగా మా దినచర్యలు సాగుతాయి" అని తెలిపారు. భారరహిత స్థితిలో శరీరం ఎన్నో మార్పులకు లోనవుతుందని, అందువల్ల కక్ష్యలో ఆరోగ్యంగా ఉండటానికి వ్యోమగాములు నిత్యం వ్యాయామాలు చేయాలని చెప్పారు. "అంతరిక్ష వాతావరణానికి అనుగుణంగా సర్దుబాటు కావడానికి కొంత సమయం పడుతుంది. తొలుత నేను స్పేస్ సిక్‌నెస్‌కు గురయ్యా. మందులు వాడా. త్వరగానే అలవాటుపడ్డాం" అని తెలిపారు.

**దిల్లీ వినువీధిలో ఐఎస్ఎస్**

ఐఎస్ఎస్ తాజాగా దిల్లీ వాసులకు కనువిందు చేసింది. సోమవారం అర్ధరాత్రి తర్వాత నిశీథిలో మిలమిలా మెరుస్తూ నగర గగనతలంపై కనిపించింది. ఈ అరుదైన దృశ్యాలను కెమెరాలో బంధించిన కొందరు.. శుభాంశుకు 'హాయ్' అంటూ వాటిని సామాజిక మాధ్యమాల్లో పంచుకున్నారు. రానున్న రోజుల్లోనూ ఐఎస్ఎస్ పలుమార్లు భారత గగనతలం మీదుగా ప్రయాణిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

## ధ్వంసం చేస్తూ.. దిశ మార్చుకుంటూ





అహ్మద్‌నగర్

వేగంగా దూసుకెళ్తూ ఎప్పటికప్పుడు తన స్థానాన్ని మార్చుకుంటూ గురిచూసి లక్ష్యాలను ఛేదించే అధునాతన శతఘ్ని విభాగంలో భారత్ మరో ఘనత సాధించింది. తొలిసారిగా గరిష్టస్థాయి స్వదేశీ పరిజ్ఞానంతో దేశవాళీ శతఘ్నిని తయారు చేసినట్లు రక్షణ పరిశోధనాభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ప్రకటించింది. తద్వారా శతఘ్నుల్ని వేగంగా మోహరించే అడ్వాన్స్‌డ్ టోవ్డ్ ఆర్టిలరీ గన్ సిస్టమ్(ఏటీఏజీఎస్)లో భారత్ మరో ముందడుగువేసింది. త్వరలో ఈ ఎంజీఎస్‌ను పూర్తిస్థాయి పరీక్షల కోసం భారత సై న్యానికి అప్పగించనున్నారు. దీర్ఘకాలంపాటు కొనసాగే ఈ పరీక్షల్లో ఎంజీఎస్ తన సత్తాను చాటితే ఆ తర్వాత దీనిని సైన్యంలో విలీనం చేస్తారు. బాలాసోర్, పోఖ్రాన్‌లో దీనిని విజయవంతంగా పరీక్షించి చూశా మని వెహికల్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్ (వీఆర్‌డీఈ) చీఫ్ జి.రామమోహనరావు చెప్పారు.

**ఎన్నెన్నో ప్రత్యేకతలు**

155ఎంఎం/52 కాలిబర్ మందుగుండును పేల్చే సామర్థ్యంతో ఈ అధునాతన శతఘ్నిని రూపొందించారు. డీఆర్‌డీవోకు చెందిన అహ్మద్‌నగర్‌లోని వీఆర్‌డీ దీనిని తయారు చేసింది.

85 సెకన్ల వ్యవధిలోనే వేగంగా విచ్చుకుని మందుగుండును లోడ్ చేసుకోగలదు. ఒక నిమిషంలో ఆరుసార్లు బాంబులను ప్రయోగించగలదు. మందుగుండును ప్రయోగించగానే తన జాడ శత్రువులకు తెలీకుండా ఉండేందుకు వేగంగా ముడుచుకుని వేరే చోటుకు ప్రయాణం సాగించగలదు. ఒక చోట ఉండి భిన్న దిశలో బాంబులను ప్రయోగించగలదు.


ఇందులోంచి మందుగుండును పేల్చే గన్ బరువే ఏకంగా 30 టన్నులు. గరిష్టంగా 45 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని సైతం తుత్తునియలు చేయగలదు. దీని క్యాబిన్‌ను పూర్తిగా బుల్లెట్ ప్రూఫ్ కవచంతో నిర్మించారు. ఇందులో ఒకేసారి ఏడుగురు సైనికులు ప్రయాణించవచ్చు. ఈ శతఘ్నిలో దాదాపు 85 శాతం పరికరాలు భారత్‌లో తయారైనవే. దిగ్గజ ఫ్రాన్స్ సీజర్, ఇజ్రాయెల్ అ ట్మోస్ 2000 సిస్టమ్‌ల తరహాలో ఈ శ తఘ్నిని రూపొందించారు. ఒక్కో యూనిట్ ధర తో పోలిస్తే దీని తయారీ ఖర్చు తక్కువ.

## సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులపై ఎన్ఐఏ నజర్

**ఇంటర్నెట్ డెస్క్:** పహల్గాం ఉగ్రదాడి తర్వాత సోషల్ మీడియాలో దేశ వ్యతిరేక పోస్టులు పెట్టే వారిపై జాతీయ దర్యాప్తు సంస్థ (%చీ×ూ%) పలు చర్యలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఇందులోభాగంగా ఖలిస్థానీ వేర్పాటువాది గురుపత్వంత్ సింగ్ పన్నూ, గ్యాంగ్‌స్టర్ గోల్డీ బార్ వంటి వీడియోల పైనా నిషేధం విధించింది. దేశవ్యాప్తంగా సోషల్ మీడియాలో ఇలాంటి కంటెంట్‌ను కట్టడి చేసే విషయంపై దృష్టిసారించిన ఎన్ఐఏ.. తాజాగా ఇతర ఏజెన్సీలతో కలిసి ఖలిస్థానీ, దేశ వ్యతిరేక పోస్టులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు యోచిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. రెచ్చగొట్టే ధోరణిలో ఉండే పోస్టులను కట్టడి చేసేందుకు దర్యాప్తు సంస్థ సరికొత్త వ్యూహం పన్నుతున్నట్లు తెలుస్తోంది.

# భారతదేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు

20 వ శతాబ్దపు ఆంగ్లంలో వ్రాసిన అత్యంత ముఖ్యమైన భారతీయ నవలా రచయితలలో రాజారావు ఒకరు. భారత దేశం గర్వించదగ్గ ఆంగ్ల రచయిత రాజారావు (1908 – 2006) ఇంగ్లీషులో నవలలు, కథలు వ్రాసి, ప్రపంచ గుర్తింపు పొందారు. రాజారావు 1908, నవంబరు 8వ తేదీన మైసూరు రాజ్యం (ప్రస్తుతం కర్ణాటక రాష్ట్రం) లోని హాసన్ పట్టణంలో ఒక స్మార్త బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. ఆయన వారి తల్లి దండ్రులకు జన్మించిన 9 మంది సంతానంలో పెద్దవారు. ఆయనకు ఏడుగురు చెల్లెల్లు, ఒక తమ్ముడు యోగేశ్వరానంద ఉన్నారు. ఇతని తండ్రి హెచ్.వి.కృష్ణస్వామి హైదరాబాదు లోని నిజాం కళాశాలలో కన్నడ భాషను బోధించేవారు. ఇతని తల్లి గౌరమ్మ ఒక గృహిణి. ఇతడు 4 యేళ్ల వయసులో ఉన్నప్పుడు ఆమె మరణించింది. ఇతడు నైజాం పరిపాలనలో ఉన్న ఆనాటి హైదరాబాదులోని మదరసా – ఎ – ఆలియాలో మెట్రిక్యులేషన్ వరకూ చదివారు. తరువాత తండ్రి పనిచేస్తున్న నిజాం కళాశాలలో డిగ్రీ చదివారు. తరువాత ఇతడు అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయంలో ఫ్రెంచి అధ్యయనం చేశారు. ఆ తర్వాత మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఇంగ్లీషు, చరిత్రలలో పట్టా పుచ్చుకున్నారు. హైదరాబాదు రాష్ట్ర ప్రభుత్వంచేత 1929లో ఏషియాటిక్ స్కాలర్‌షిప్ పొంది ఫ్రాన్స్‌లోని మొపెయి విశ్వవిద్యాలయంలో ఐరిష్ సాహిత్యంపై భారతీయ ప్రభావం అనే అంశంపై అధ్యయనం చేశాడు. 1931లో ఇతడు కేమిల్ మౌలీ అనే ఫ్రెంచి అధ్యాపకురాలిని వివాహం చేసుకున్నారు. 1939 వరకు వీరు కలిసి ఉన్నారు. తరువాత వీరి సంబంధం భగ్నమైంది. ఈ వైవాహిక జీవితం గురించి రాజారావు తన నవల "ది సెర్పెంట్ అండ్ ది రోప్"లో వర్ణించారు. 1939లో ఇతడు భారతదేశం తిరిగి వచ్చారు. 1942లో ఇతడు క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 1943–1944లో ఇతడు బొంబాయి నుండి వెలువడిన "టుమారో" అనే పత్రికకు సహ సంపాదకుడిగా వ్యవహరించారు. "శ్రీ విద్యా సమితి" అనే సాంస్కృతిక సంస్థ ప్రారంభానికి ఆయన



ముఖ్య కారకులు. ఇతడు "చేతన" అనే మరో సాంస్కృతిక సంస్థతో కూడా అనుబంధాన్ని కలిగి ఉన్నారు. ఇతడు 1966 నుండి 1986 వరకు ఆస్టిన్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్‌లో తత్త్వశాస్త్రాన్ని బోధించారు. అక్కడ ఇతడు బోధించిన వాటిలో మార్క్సిజం నుండి గాంధీయిజం దాకా, మహాయాన బౌద్ధము, భారతీయ తత్త్వము, ఉపనిషత్తులు మొదలైనవి ఉన్నాయి. 1965లో ఇతడు అమెరికన్ రంగస్థల నటి కేథరిన్ జోన్స్‌ను వివాహం చేసుకున్నారు. వారికి క్రిస్టఫర్ రామారావు అనే ఒక కుమారుడు కలిగారు. 1986లో ఆమెకు విడాకులు ఇచ్చి సూసన్ వాట్‌ను మూడవ వివాహం చేసుకున్నారు. సూసన్ 1970లో టెక్సాస్ యూనివర్సిటీలో ఇతని శిష్యురాలు. అయన తన రచనా వ్యాసంగంపు తొలిదశలో ఫ్రాన్సు దేశంలో ఫ్రెంచి, ఇంగ్లీషు, కన్నడ భాషలలో కథలు వ్రాశాడు. 1939లో ఛేంజింగ్ ఇండియా అనే సంకలనానికి సంపాదకునిగా, విదర్ ఇండియా అనే పుస్తకాన్ని ఇక్బాల్ సింగ్‌తో కలిసి సహ సంపాదకునిగా ప్రచురించారు. జవహర్‌లాల్ నెహ్రూ వ్రాసిన సోవియట్ రష్యా సమ్ రాండమ్ స్కెచెస్ అండ్ ఇంప్రెషన్స్ అనే పుస్తకానికి సంపాదకుడిగా ఉన్నారు. ఇతడు జాతీయోద్యమంలో పాల్గొన్న అనుభవాలు ఇతని తొలి నవల "కాంతాపుర"లోను కథా సంకలనం "ది కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్"లోను ప్రతిఫలించాయి. ఫ్రాన్స్ నుండి తిరిగి వచ్చిన చాలా కాలం తర్వాత 1960లో ఇతడు "ద సర్పెంట్ అండ్ ద రోప్" రచించారు. దీనిలో భారతీయ పాశ్చాత్య సంస్కృతుల మధ్య సంబంధాలను నాటకీయ ఫక్కీలో వర్ణించబడింది. ఈ నవల పేరులోని సర్పం, భ్రాంతికి, త్రాడు, వాస్తవానికి ప్రతీకలు. కాంతాపుర (1938), ద సర్పెంట్ అండ్ ద రోప్ (1960), ద క్యాట్ అండ్ షేక్స్‌పియర్: ఎ టేల్ ఆఫ్ ఇండియా (1965), కామ్రేడ్ కిరిలోవ్ (1976), ద చెస్ మాస్టర్ అండ్ హిజ్ మూవ్స్ (1988), ఆన్ ది గంగా ఘాట్ (1989), ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్ (1947), ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్ (1978), ద ట్రూ స్టోరీ ఆఫ్ కనకపాల, ఇన్ ఖందేష్, కంపేనియన్స్, ద కౌ ఆఫ్ ది బ్యారికేడ్స్అక్కయ్య, ద లిటిల్ గ్రామ్ షాప్, జవని, నిమ్క, ఇండియా ఎ ఫేబుల్, ద పోలీస్‌మాన్ అండ్ ద రోజ్బీ ఛేంజింగ్ ఇండియా: ఏన్ ఆంథాలజీ (1939)బీ టుమారో (1943–44)బీ విదర్ ఇండియా? (1948) ద మీనింగ్ ఆఫ్ ఇండియాబీ వ్యాసాలు (1996)బీ ద గ్రేట్ ఇండియన్ వే: ఎ లైఫ్ ఆఫ్ మహాత్మాగాంధీ, జీవిత చరిత్ర (1998), ద బెస్ట్ ఆఫ్ రాజారావ్ (1998), 5 ఇండియన్ మాస్టర్స్ (రాజారావు, రవీంద్రనాథ్ ఠాగూర్, ప్రేమ్‌చంద్, డా. ముల్క్ రాజ్ ఆనంద్, కుష్వంత్ సింగ్) (2003) తదితర రచనలు చేశారు. రాజారావు భారతదేశపు అత్యున్నత గౌరవాలు పొందారు. 1964: కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డుబీ 1969: పద్మభూషణ్ పురస్కారంబీ 1988: న్యూస్టాడ్ట్ అంతర్జాతీయ సాహిత్య బహుమతిబీ 2007 లో మరణానంతరం పద్మ విభూషణ్ పురస్కారం లభించాయి. ఇతడు 2006, జూలై 8వ తేదీన టెక్సాస్ రాష్ట్రంలోని ఆస్టిన్ నగరంలోని తన గృహంలో 97వ యేట గుండెపోటుతో మరణించారు.

# విలక్షణ నటుడు సంజీవ్ కుమార్

ఒక విలక్షణమైన నటుడు. రంగస్థలం అంటే అతనికి ప్రాణం. సినిమాల్లోకి రావాలని ప్రయత్నిస్తున్న సమయంలో రాజశ్రీ సంస్థ స్క్రీన్ టెస్ట్‌లో విఫలమయ్యాడు. అతడే ఆ తర్వాత జాతీయ స్థాయిలో ఉత్తమ నటుడుగా రెండుసార్లు 'భారత్' అవార్డులను అందుకోవడం విశేషం. ఆయనే సంజీవ్ కుమార్. సంజీవ్ కుమార్ అసలు పేరు హరిహర్ జెఠాలాల్ జరీవాలా (హరిభాయ్ అని కూడా పిలిచేవారు.) ఆయన 1938 జూలై 9న సూరత్, బాంబే ప్రెసిడెన్సీ, బ్రిటిష్ ఇండియాలో ఒక గుజరాతీ పటేల్ కుటుంబంలో జన్మించారు. ఇతని బాల్యం సూరత్‌లో గడచింది. తరువాత ఆయన కుటుంబం ముంబాయికి తరలి వెళ్ళింది. అక్కడ ఒక ఫిలిం స్కూలులో సంజీవ్ కుమార్ శిక్షణ పొందారు. తద్వారా బాలీవుడ్‌లో నటుడిగా స్థిరపడ్డారు. నట జీవితాన్ని నాటక రంగం ద్వారా ప్రారంభించారు. మొదట ఇతడు ముంబాయిలోని "ఇండియన్ పీపుల్స్ థియేటర్ అసోసియేషన్", తర్వాత "ఇండియన్ నేషనల్ థియేటర్" సంస్థల నాటకాలలో వేషాలు వేశారు. రంగస్థల నటుడిగా ఇతడు 22 ఏళ్ల వయసులో ముసలి వేషాలు వేసేవారు. 1952లో శశిధర్ ముఖర్జీ బెంగాలి సినిమా 'బసు పరివార్' చిత్రాన్ని హిందీలో 'హమ్ హిందుస్తానీ' పేరుతో 1960లో పునర్నిర్మించారు. సునీల్ దత్, ఆశాపరేఖ్ జంటగా నటించిన ఈ చిత్రం ద్వారా సంజీవ్ కుమార్ బాలీవుడ్‌కు పరిచయమయ్యాడు. ఇతనితోపాటే ప్రేమ్ చోప్డా కూడా వెండితెరకు చేరువయ్యారు. హీరోగా హిందీ సినిమాలో పరిచయం కావడానికి సంజీవ్ కుమార్‌కు ఐదేళ్లు పట్టింది. 1965లో 'నిశాన్' అనే సినిమా ద్వారా కథా నాయకుడి వేషాలు వేయడం మొదలు పెట్టాడు. 1968లో 'సంఘర్ష్' సినిమాలో ప్రముఖ నటుడు దిలీప్ కుమార్‌తో కలిసి నటించారు. తరవాత 'స్మగ్లర్', 'పతి పత్ని', 'హుస్న్ అవుర్ ఇష్?', 'బాదల్' వంటి సినిమాల్లో నటించినా సంజీవ్ కుమార్‌కు పెద్దగా గుర్తింపు రాలేదు. హిందీ సినిమాలలోనే కాక మారాఠీ, తెలుగు, పంజాబీ, సింధీ, తమిళ, గుజరాతీ సినిమాలలో కూడా నటించారు. ఇతడు గుల్జార్, ఎ.కె.హంగల్, హృషీకేశ్ ముఖర్జీ, యశ్ చోప్రా, సుభాష్ ఘాయ్, సత్యజిత్ రే మొదలైన దర్శకులతో పనిచేశారు. అరుణా ఇరానీ, జయ బాధురి, ఎల్.విజయలక్ష్మి, రాఖీ, లీనా చంద్రావర్కర్, సులక్షణా పండిట్, మౌసమీ చటర్జీ, యోగీతా బాలీ, అపర్ణా సేన్, షర్మిలా ఠాగూర్ మొదలైన నటీమణుల సరసన నటించారు. ఇతడు నటించిన షోలే చిత్రంలో ఠాకూర్ పాత్ర ఇతడికి




మంచి పేరు తెచ్చి పెట్టింది. 'నయాదిన్ నయీరాత్' సినిమాలో తొమ్మిది పాత్రలను ధరించారు. ఈ పాత్రలను తమిళం (నవరాత్రి)లో శివాజీ గణేశన్, తెలుగు (నవరాత్రి)లో అక్కినేని నాగేశ్వరరావు పోషించారు. బాలీవుడ్‌లో ప్రవేశించిన తొలిరోజుల్లో లఘు బడ్జెట్ సి–గ్రేడ్ చిత్రాల్లో నటించారు. 1965లో 'నిషానా' సినిమాతో హీరో అవతార మెత్తిన సంజీవ్ కుమార్ అచిరకాలం లోనే 'ఖిలోనా' వంటి విభిన్న సినిమాల్లో అద్భుత నటనా వైదుష్యాన్ని చూపి, భవిష్యత్ ప్రస్థానానికి పునాదులు నిర్మించు కున్నారు. రాజిందర్ సింగ్ బేడి నిర్మించిన 'దస్తక్' సినిమా ఉత్తమ కథానాయకునిగా సంజీవ్ కుమార్‌కు జాతీయ పురస్కారాన్ని అందించింది. తరువాత గుల్జార్ దర్శకత్వం వహించిన 'కోషిష్', 'పరిచయ్' సినిమాలు విభిన్న పాత్రలను ప్రసాదించి సంజీవ్ కుమార్‌లోని అసలు సిసలైన నటుణ్ణి వెలికి తీశాయి. గుల్జార్ పర్యవేక్షణలోనే వచ్చిన 'ఆంధీ', 'మౌసమ్' సినిమాలు సంజీవ్ కుమార్ నట ప్రస్థానాన్ని సుస్థిరం చేశాయి. తరువాత గుల్జార్ దర్శకత్వంలో వచ్చిన 'కోషిష్' సినిమా సంజీవ్ కుమార్‌కు ఉత్తమ నటుడిగా జాతీయ బహుమతి తెచ్చి పెట్టింది. ఇక 'షోలే' సినిమాలో ఠాకూర్ బలదేవ్ సింగ్ పాత్రలో ఆయన ఒదిగి పోయారు. ఆయనకు పుట్టుకతోనే గుండెలో లోపం వుండేది. అది జన్యుపరంగా సంక్రమించినదే. 1976లో తొలిసారి గుండెపోటు వచ్చినప్పుడు అమెరికాలో బైపాస్ చికిత్స చేయించు కున్నారు. అయితే 1985 నవంబరు 6న సంజీవ్ కుమార్‌కు తీవ్రమైన గుండెపోటు వచ్చింది. దాంతో బ్రతికే అవకాశం లేకుండా పోయింది. అయితే ఆరోగ్యాన్ని సరిగ్గా పట్టించుకోక 47 సంవత్సరాలకే బ్రహ్మచారిగా మిగిలి తనువు చాలించారు. గుజరాత్ రాష్ట్రం సూరత్ లో ఒక వీధికి ఇతని స్మృత్యర్థం "సంజీవ్ కుమార్ మార్గ్" అని నామకరణం చేశారు. ఇతనిపేరుతో సూరత్‌లో ఒక పాఠశాల నెలకొల్పారు. 2013, మే 3వ తేదీ భారతప్రభుత్వం ఇతనిపై ఒక తపాలాబిళ్ల విడుదల చేసింది. 14 ఫిబ్రవరి 2014లో ఇతని స్వంత పట్టణం సూరత్‌లో అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రి, ప్రస్తుత భారత ప్రధాని నరేంద్ర మోడీ 108 కోట్ల విలువైన సమావేశ మందిరాన్ని "సంజీవ్ కుమార్ ఆడిటోరియం" పేరుతో ప్రారంభించారు. ఇతని పేరుతో "సంజీవ్ కుమార్ ఫౌండేషన్" ఒక జాతీయ స్థాయి సేవా సంస్థ ఏర్పాటు చేయబడింది. ఈ సంస్థ బాలల విద్య, ఆరోగ్య, సాంస్కృతిక అభ్యున్నతికై పనిచేస్తున్నది.

## కాకలు తీరిన కమ్యునిస్టు యోధుడు

భారత రాజకీయ రంగంలో అగ్రశేణి నాయకుల్లో ఒకరైన జ్యోతిబసు భారత స్వాతంత్ర్యోద్యమంలో, ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారు. ఆయన భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) తొలితరం నాయకులు, మొదటి పోలిట్ బ్యూరో సభ్యులు. 23 సంవత్సరాలు వరసగా ఒకే రాష్ట్రానికి ముఖ్య మంత్రిగా పనిచేసిన సుదీర్ఘ పాలనా అనుభవశాలి. ప్రధాని కావడానికి అవకాశం వచ్చినా, పార్టీ నిర్ణయానికి కట్టుబడి పార్టీ ఆదేశానుసారం దూరంగా నిలిచి క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచిన నిబద్ధత కలిగిన ఆదర్శ నేత ఆయన. సీపీఎం కురువృద్ధుడు జ్యోతిబసు పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి 23 సంవత్సరాల పాటు విరామం లేకుండా ముఖ్యమంత్రిగా సేవలందించి చరిత్ర సృష్టించారు. పశ్చిమ బెంగాల్ లో రైతాంగ కార్మికులను సమీకరించి రైతాంగ ఉద్యమాల్లో, పీడిత ప్రజల ఉద్యమాల్లో జ్యోతి బసుది పాత్ర మరువ లేనిది. దేశంలో గ్రామ పంచాయతీ వ్యవస్థను బలోపేతం చేసి భూ సంస్కర ణలు అమలు చేసి కౌలుదారు లకు, కార్మికులకు రక్షణ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వంగా బెంగాల్ ను తీర్చిదిద్దిన పాలనా సంస్కరణ వాది జ్యోతిబసు. 1914 జూలై 8న కోల్కత్తాలో బెంగాలీ మధ్యతరగతి కుటుంబం లో జ్యోతి బసు... నిశికాంత్ బసు, హేమలతా బసు దంపతులకు జన్మించారు. స్థానికంగా కలకత్తా (నేటి కోల్కత) లోనే జ్యోతి విద్యా భ్యాసం చేశారు. ప్రెసిడెన్సీ కళాశాలలో బసు తన డిగ్రీ పూర్తి చేశారు. ఉన్నత చదువుల కోసం 1935 లో ఇంగ్లాండు వెళ్ళారు. ఇంగ్లాండులో న్యాయ శాస్త్రంలో విద్యనభ్యసించే సమయంలో గ్రేట్ బ్రిటన్ కమ్యూనిస్టు పార్టీ వైపు ఆకర్షితులై, రాజకీయాలపై ఆసక్తి పెంచు కున్నారు. 1938లో జవహర్ లాల్ నెహ్రూ లండన్ పర్యటన సమయంలో సదస్సు నిర్వహణ బాధ్యతను జ్యోతి బసు తీసు కున్నారు సుభాష్ చంద్రబోస్ పర్యటన సమయంలో కూడా జ్యోతి బసు ఏర్పాట్లు చేసారు. 1940లో న్యాయశాస్త్ర విద్య పూర్తి చేసుకొని మిడిల్ టెంపుల్ వద్ద బారిస్టర్ గా అర్హత సాధించి, అదే సంవత్సరంలో భారత దేశానికి తిరిగి వచ్చారు. 1944లో ట్రేడ్ యూనియన్ ఉద్యమాలలో పాలు పంచుకొని ఆ తరువాత యూనియన్ ప్రధాన కార్యదర్శి అయ్యారు. 1946లో తొలిసారిగా బెంగాల్ శాసనసభకు ఎన్నికయ్యారు. బి.సి. రాయ్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసన సభలో ప్రతిపక్ష నేతగా వ్యవహరించారు. 1967లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడంతో అజయ్ ముఖోపాధ్యాయ నేతృత్వం లోని ప్రభుత్వంలో 1967 నుండి 1969 వరకు పశ్చిమ బెంగాల్ ఉప ముఖ్య మంత్రిగా వ్యవహరించారు. 1972 లో రాష్ట్రంలో మళ్ళీ కాంగ్రెస్ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేయగా, జ్యోతి బసు కూడా తన శాసనసభ స్థానంలో ఓటమి పాలైనారు. తర్వాత 1977 జూన్ 1 నుండి 2000 నవంబరు 6 వరకు నిరాటంకంగా జ్యోతి బసు వరుసగా 5 సార్లు ముఖ్య మంత్రిగా పని చేశారు.

# దేశాన్ని మింగుతున్న మత్తు విపత్తు

గంజాయి అనే మత్తు పదార్థం ఈ కాలంలో దేశాన్ని మానవీయ విపత్తుగా ముప్పతిప్పలు పెడుతోంది. గ్రామీణం గానీ, పట్టణం గానీ, పాఠశాలలైనా, కళాశాలలైనా, యువతీ యువకులైనా ... తేడా లేకుండా ఈ మత్తు మహమ్మారి వేగంగా విస్తరిస్తోంది. ఇది కేవలం ఒక మానసిక వ్యసనం కాదు. శారీరక ఆరోగ్యాన్ని, కుటుంబ పరిమితిని, సామాజిక సమతుల్యతను, ఆర్థిక స్థిరత్వాన్ని నాశనం చేసే భయంకరమైన వ్యాధిగా రూపుదిద్దుకుంది. గంజాయి అనేది "గంజి మొక్క" నుండి వచ్చే మత్తు పదార్థం. దీనిలో ప్రధానంగా ఉండే క్రియాశీల పదార్థం టెట్రా హైడ్రో. కానబినాల్, ఇది మెదడులోని స్వభావాన్ని ప్రభావితం చేస్తూ తాత్కాలిక ఆనందానుభూతిని కలిగించ గలదు. అయితే దీర్ఘకాల వాడకం వల్ల మానసిక అస్థిరత, భ్రమలు, నిస్పృహ, బహుళ వ్యక్తిత్వ లక్షణాలు, ఆందోళన, విపరీత భావోద్వేగాలు తలెత్తుతాయి. ఆరోగ్యపరంగా ఊపిరితిత్తుల సమస్యలు, గుండె వేగం పెరగడం, జీర్ణక్రియ మందగించడం వంటి శారీరక దుష్ప్రభావాలు కలుగుతాయి. 2021లో ఆఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ రూపొందించిన డ్రగ్ వినియోగంపై జాతీయ సర్వే ప్రకారం దేశంలో సుమారు 3.1 కోట్ల మంది కనీసం ఒక్కసారి గంజాయి వాడినట్లు తేలింది. ఇందులో దాదాపు 70 లక్షల మంది గంజాయికి బానిసలుగా మారిన వారే. పట్టణాల్లో మాత్రమే కాదు, గ్రామీణ ప్రాంతాల్లో కూడా గంజాయి వినియోగం వేగంగా పెరుగుతోంది. ముఖ్యంగా 15 నుండి 35 ఏళ్ల మధ్య వయస్సు కల యువత దీనికి బలవుతున్నారు. గంజాయి వినియోగానికి ప్రధాన కారణాలలో ఒకటి – సులభ లభ్యత. దేశంలోని ఉత్తరాఖండ్, హిమాచల్ ప్రదేశ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌ల ఏజెన్సీ ప్రాంతాలలో విస్తృతంగా సాగవుతోంది. అక్కడినుండి ఇది దేశ వ్యాప్తంగా అక్రమంగా రవాణా అవుతోంది. ముంబయి, ఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు వంటి మెట్రో నగరాల్లో కళాశాలలు, పబ్‌లు, పార్టీలు గంజాయి విక్రయాలకు కేంద్రాలుగా మారిపోయాయి. యువతలో స్నేహితుల ఒత్తిడి, సరదా ప్రయోగం అనే పేరుతో మొదలై, వ్యసనంగా మారుతోంది. నిరుద్యోగం, కుటుంబ కలహాలు, ప్రేమ విఫలాలు వంటి మానసిక ఒత్తిళ్లు కూడా గంజాయి వైపు నెట్టేస్తున్నాయి. అంతేకాదు, "గంజాయి హానికరం కాదు", "ఇది ఆయుర్వేద మందు" అనే తప్పుడు ప్రచారాలు కూడా యువతను ఈ మత్తులోకి తొక్కిస్తున్నారు. ఈ మత్తు పదార్థం ప్రభావం కేవలం వ్యక్తిగత స్థాయిలో కాకుండా కుటుంబానికి, సమాజానికి తీవ్రంగా విస్తరిస్తోంది. గంజాయి వాడకం వల్ల పాఠశాల విద్యార్థులలో చదువుపై ఆసక్తి తగ్గిపోతోంది. తరచుగా గైర్హాజరు అవుతూ చివరికి చదువు మానేస్తున్నారు. జ్ఞాపకశక్తి తగ్గిపోవడం, ఏకాగ్రత కోల్పోవడం, మానసిక స్థిరత్వం కోల్పోవడం వలన ఉద్యోగ అవకాశాలపై కూడా తీవ్ర ప్రభావం పడుతోంది. నేరాల శాతం పెరుగుతోంది. గంజాయి కొనుగోలుకు డబ్బుల కోసం దొంగతనాలు, దాడులు వంటి నేరాలకు పాల్పడే అవకాశాలు కూడా పెరిగాయి. డ్రగ్ ఆధారిత నేరాల శాతం గత ఐదేళ్లలో 32 శాతం మేర పెరిగిందన్నది ప్రభుత్వ గణాంకాలే చెబుతున్న నిజం. ఇటు తెలంగాణలో 2023లో మాత్రమే గంజాయి అక్రమ రవాణా కేసులు 850కి పైగా నమోదయ్యాయి. హైదరాబాదు, రంగారెడ్డి ప్రాంతాల్లోనే దాదాపు 220 కేసులు చోటుచేసుకున్నాయి. ఆంధ్ర ప్రదేశ్‌లోని విశాఖ, అల్లూరి సీతారామరాజు, పాడేరు, ముంపు ప్రాంతాల్లో గంజాయి సాగు కొనసాగుతూనే ఉంది. ఏజెన్సీ ప్రాంతాల్లో సుమారు 1,500 ఎకరాల గంజాయి సాగు గుర్తించబడి నాశనం చేయబడినట్లు నివేదికలు చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్ని ఎదుర్కొనటానికి కేంద్ర ప్రభుత్వం 1985లో మాదక ద్రవ్యాలు మరియు మానసిక ప్రభావ పదార్థాల చట్టాన్ని తీసుకువచ్చింది. దీని ప్రకారం గంజాయి సాగు, నిల్వ, రవాణా, విక్రయం, వినియోగం నేరంగా పరిగణించ బడుతుంది. కేంద్ర స్థాయిలో నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో, రాష్ట్రాల్లో పోలీసు శాఖలు, ఎక్సైజ్ శాఖలు గంజాయి వ్యాపారాన్ని అరికట్టేందుకు కృషి చేస్తున్నాయి. డ్రోన్‌ల ద్వారా పర్యవేక్షణ, సరిహద్దుల్లో తనిఖీలు, రహస్య సమాచార మాధ్యమాల ద్వారా గంజాయి వాణిజ్యాన్ని గుర్తించి నిర్వీర్యం చేస్తున్నారు. పాఠశాల స్థాయిలో అవగాహన సదస్సులు, కళాశాలల వద్ద డ్రగ్ నిరోధ శిబిరాలు నిర్వహించడం మొదలు పెట్టారు. 2025 నాటికి మత్తు పదార్థాల వినియోగాన్ని 50 శాతం తగ్గించాలన్న లక్ష్యంతో కేంద్రం "దేశీయ మత్తు నియంత్రణ చర్యల కార్యాచరణ పథకం"ను చేపట్టింది. ఇందులో అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాల ఏర్పాటు, మానసిక చికిత్సలు, కుటుంబాల సహకారం వంటి అంశాలను మేళవించారు. కొన్ని రాష్ట్రాలు పాఠశాలల పాఠ్యాంశాలలో డ్రగ్స్ హానిపై ప్రత్యేక అధ్యాయాలు ప్రవేశ పెట్టాయి. అయితే ఈ చర్యలు సరిపోవు. సమాజం మొత్తం దీన్ని ఒక జాతీయ సంక్షోభంగా గుర్తించాలి. ప్రతీ పాఠశాల, కళాశాల, కుటుంబంలో ఈ విషయంపై చర్చ, చైతన్యం అవసరం. యువత మానసిక ఒత్తిళ్లకు గురికాకుండా ఉండేందుకు వారికి మానసిక ఆరోగ్య మార్గదర్శకత అవసరం. ఉపాధి అవకాశాలు పెంచాలి. సినిమా, టెలివిజన్, సోషల్ మీడియా వంటి వేదికల్లో గంజాయి వాడకాన్ని ప్రోత్సహించే దృశ్యాలను నియంత్రించాలి. నిత్యజీవితంలో ప్రతి ఒక్కరికీ ఈ పోరాటంలో భాగస్వామ్యం ఉండాలి. గంజాయి మహమ్మారి మన దేశ యువతను బలి తీసుకుంటోంది. అది కేవలం ఒక మత్తు పదార్థం కాదు – అది ఒక భవిష్యత్ హంతక మార్గం. ఈ మత్తు మాయను అంతమొందించాలి. ప్రభుత్వాలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మానసిక నిపుణులు, సమాజ సేవా సంస్థలు, యువతీ, యువకులు – అందరూ చేతులు కలిపి పని చేయాలి. అంతే కాదు, మానవతా దృష్టితో ఈ వ్యసనాన్ని ఔషధ చికిత్స, పునరావాసం, బోధన, శిక్షణ, క్రమశిక్షణ అనే అంశాలుగా అర్థం చేసుకుని ముందుకెళ్లాలి. మన దేశం ఆరోగ్యంగా ఉండాలంటే మన యువత ఆరోగ్యంగా ఉండాలి. యువత చేతులు సృష్టి కర్తలుగా ఎదగాలి. మత్తు పదార్థాలకు బానిసలుగా కాక. యువతను గంజాయి సంకెళ్ల నుండి విముక్తి చేయాలంటే – చైతన్యంతో, శక్తితో, స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఒక అడుగు ముందుకు వేయాలి. అప్పుడు గంజాయి రహిత భారతం సాధ్యమే. అప్పుడు మన దేశ భవిష్యత్తు వెలుగులవైపు ప్రయాణిస్తుంది.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

## చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి.వెంకట్రాంరెడ్డి

**చౌటుప్పల్.జులై 8.ప్రభాత సూర్య:** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి అన్నారు. మంగళవారం చౌటుప్పల్ పురపాలక సంఘం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 12వ వార్డులో మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రాంరెడ్డి డోర్ టు డోర్ అవేర్నెస్, హోమ్ కంపోస్టింగ్, చెత్తను తలగబెట్టవద్దని,ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని కాలనీవాసులకు సూచించారు. కాలనీవాసులతో ఆయన స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 1,2వ వార్డులలోఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిపై మున్సిపల్ కమిషనర్ పర్యవేక్షణ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ఇల్లు నిర్మాణం చేయాల్సినవారు తొందరగా ఇల్లు నిర్మాణం చేసుకోవాలని, ఆర్థికపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే మహిళా సంఘాల ద్వారా లోన్ల అవకాశం ఇస్తారని తెలిపారు. 1,2వ వార్డులలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులను కలిసి వారికి తగిన సూచనలు చేస్తూ,ఇంటి నిర్మాణ పురోగతిని సంబంధిత వార్డ్ ఆఫీసర్ తో పర్యవేక్షించారు.

**ఇందిరమ్మ ఇళ్లపై సమీక్షా సమావేశం...**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని వార్డ్ ఆఫీసర్లతో కమిషనర్ వెంకట్ రామ్ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇట్టి సమీక్షలో ప్రతి వార్డ్ ఆఫీసర్ తో వార్డుల వారిగా పురోగతిని కోరుతూ వారికి ఇచ్చిన ఇండ్లను




పూర్తిచేయాలని తగు సూచనలు సలహాలు చేస్తూ నూరు శాతం నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలలో మేనేజర్ శ్రీధర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘుపతి, వార్డుఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, ఇన్చార్జి శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, మెప్మా టిఎంసి కవిత,ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ రేణు కుమార్, వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి







**రామడుగు, జూలై 08( ప్రభాత సూర్య )** దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రెండుసార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా చొప్పదండి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రాభివృద్ధికి ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని పేదలకు ఉచితంగా వైద్యం అందలని ఆరోగ్య శ్రీ పథకం, 108 అంబులెన్స్ సేవలు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ద్వారా చరిత్ర సృష్టించారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంతో పాటు కేంద్రంలో కూడా అధికారంలోకి రావడానికి ఆయన చేసిన కృషితో కాంగ్రెస్ కార్యకర్తల గుండెల్లో దేవుడిగా నిలిచిపోయారన్నారు. కార్యక్రమంలో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టే అశోక్ నాయకులు గుర్రం రమేష్,కడారి శంకర్, తోడేటి డేవిడ్, మావురపు రాములు, గుంటి స్వరూప, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇర్ల స్వామి,గ్రామ శాఖ అధ్యక్షులు పెరుకా శ్రీనివాస్,ఎమండ్ల రాజమల్లు,హన్మంతు రెడ్డి,పాలూరి ప్రసాద్,జహంగీర్, కోలపూరి శ్రీకాంత్,పెద్ది శ్రీనివాస్,చిల్ల శంకర్, కల్లేపెల్లి ప్రేంకుమార్, బండారి రాజేష్, సొమిడి శ్రీనివాస్,దొంత శ్రీధర్,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# సంస్థాన్‌లో ఘనంగా

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి ఉత్సవాలు





**జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు సన్మానం**




**సంస్థాన్ నారాయణపురం, జూలై 08( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రైతు బాంధవుడు పేదల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఉచిత కరెంటు ఆరోగ్యశ్రీ ఫీజు రీయంబర్స్మెంట్ అనేక సంక్షేమ పథకాలను తీసుకొచ్చి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నో సేవలు చేసిన గొప్ప నాయకుడు వైఎస్సార్ అని అన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి పండ్ల పంపిణీ చేశారు. వైయస్సార్ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసి శాలువులతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటోతు శ్రీనివాస్ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంగూరి సత్తయ్య యాదవ్,పిఎసిఎస్ మాజీ చైర్మన్ ఏర్పుల సుదర్శన్, సీనియర్ నాయకులు ఎండి రహీం షరీఫ్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు కరెంటోత్ రమేష్ నాయక్, వీరమల్ల స్వామి గౌడ్ పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ, జక్కర్తి రాజు , యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పల నాగరాజు , గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు చిలువేరు అంజయ్య పాల,మాజీ వార్డ్ మెంబర్ బొమ్మరబోయిన రవికుమార్, బీసీ సెల్ మండల అధ్యక్షులు రత్తపల్లి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శి కురుమిద్ద గోపాలు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ,సిలివేరు శంకర్, రేవనపల్లి గోపాల్,ఎర్రోళ్ల ముత్తయ్య,పాశం ధర్మయ్య, ఏపూరి గోపాలు, బలుగూరి శివ,ఎండి వజీత్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుని సన్మానించిన ఉబ్బ బిక్షపతి



**చౌటుప్పల్.జులై 8.ప్రభాత సూర్య** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షునిగా ఎన్నికైన ఎం రామచంద్ర రావును చౌటుప్పల్ మండలం,తంగడపల్లి గ్రామానికి చెందిన ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉబ్బ బిక్షపతి వారిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి క్రమశిక్షణ కమిటీ మెంబర్ బోసుపెల్లి ప్రతాప్, బీజేపీ సీనియర్ నాయకులు మిరియం బాబు రావు,మహిళా నాయకురాలు పద్మజ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెర్ల లో ఘనంగా పోచమ్మ బోనాలు



**మద్దూర్, జులై 8 ప్రభాతవార్త** నారాయణపేట జిల్లా మద్దూరు మండల పరిధిలోని పల్లెర్ల గ్రామంలో మంగళవారం రోజు పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచి ప్రతి ఇంటిలో బోనం తయారుచేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు ఊరిలో పోతురాజు వేషంతో ప్రతి ఒక్కరిని ఆకట్టుకునేటట్లు బోనాల ముందు పోతురాజు ఆటపాటలతోని బోనాలు బయలుదేరాయి ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశోక్, మాజీ ఎంపీటీసీ నారాయణరెడ్డి, ఎల్లారెడ్డి, గోవర్ధన్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## జులై 9 సమ్మెకు జర్నలిస్ట్ ఫెడరేషన్ సంఘీభావం

**తుర్కయంజాల్,జూలై 08, ప్రభాత సూర్య:** దేశవ్యాప్తంగా జూలై 9న కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన సమ్మె పిలుపునకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తోంది. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన చెల్లింపు చట్టాలతో పాటు 44 చట్టాలను రద్దు చేసిన కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కార్మిక సంఘాలు చేస్తున్న ఆందోళనకు సంఘీభావం ప్రకటిస్తున్నాం. అందులో భాగస్వాములమవుతున్నాం.


తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా. నియోజకవర్గం కమిటీలు జూలై 9న అన్ని జిల్లా కేంద్రాలలో కేంద్ర కార్మిక సంఘాలతో పాటు జరిగే ఆందోళనలో పాల్గొనాలని కోరుతున్నాం. కేంద్ర కార్మిక సంఘాల నిర్వహించే ధర్నాలు ప్రదర్శనలు ఇతర ఆందోళన కార్యక్రమాల్లో భాగస్వాములం కావడం ద్వారా కార్మిక ఐక్యతను ప్రదర్శించాలని విజ్ఞప్తి చేస్తున్నాం. జర్నలిస్టులకున్న వర్కింగ్ జర్నలిస్టుల చట్టం వేతన చెల్లింపు చట్టాల పునరుద్ధరణతో జర్నలిస్టు వృత్తి ప్రమాణాలను నిలబెట్టుకోగలమని చాటి చెబుదాం.

## స్నేహితుని కుటుంబానికి అండగా



**సంస్థాన్ నారాయణపూర, జూలై 08( ప్రభాత సూర్య ):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూర%శీ% మండల చిమిర్యాల గ్రామానికి చెందిన ఆరుట్ల వెంకటేష్ యాదవ్ అకాల మరణానికి చింతిస్తూ వారి చిన్ననాటి మిత్రులు,1997-98 ఎస్ఎస్సి బ్యాచ్ మిత్రులు 70000 రూపాయలు ఆర్థిక సాయంగా వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో1997-98 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రబృందం పాల్గొన్నారు.

## నేరేడలో ఘనంగా మొహర్రం వేడుకలు



**ఖమ్మం( సూర్య ప్రతినిధి )** వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఖమ్మం జిల్లా చింతకాని మండలం నేరడ గ్రామంలో మొహర్రం వేడుకలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు పటేల్ ఆలస్యం నరసింహారావు మాట్లాడుతూ గ్రామంలో 100 ఏళ్లకు పైగా సాంప్రదాయ పద్ధతులతో మొహర్రం జరుగుతుందని అన్నారు. ఇక్కడ ప్రధానంగా మొహరం నెలవంక కనబడిన దగ్గర్నుంచి మొహర్రం 10వ రోజు వరకు మద్యం మాంసం ముట్టరు మా గ్రామ ప్రత్యేకత అని అన్నారు. మా గ్రామంలో అన్ని కుల మతాలు బేధాలు లేకుండా ఈ పండుగని ఘనంగా అందరూ కలిసి నిర్వహించుకుంటారు. సోమవారం యౌమి ఆశుర అనగా మొహర్రం 10వ రోజు చివరి రోజు హజరత్ ఇమామే హసన్ హుస్సేన్ బలిదానాలకి గుర్తు చేసుకుంటూ వారి యొక్క ఆకారాలు పిర్ల రూపంలో తయారుచేసి గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో బెల్లంతో చేసిన పానకాన్ని తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు. ఈ గ్రామంలో ప్రత్యేకంగా అన్ని కులాల వాళ్ళు కలిసిమెలిసి ఈ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు అని ఆలస్యం నరసింహారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలస్యం నరసింహారావు పటేల్ మంకెన రమేష్ ఆలస్యం పెద్ద నరసింహారావు కిలారు భూషయ్య ఆలస్యం మధు ఆలస్యం ప్రసాద్ ఆలస్యం నాగేశ్వరరావు వంకాయలపాటి సాయి కృష్ణ వంకాయలపాటి మాధవరావు నున్న తాజుద్దీన్ వడ్డేపూడి కృష్ణ వడ్డెపూడి ముత్తయ్య ముజావర్ మదార్ సాహెబ్ పులిపాటి ఉపేందర్ అప్జల్ సొందు సాహెబ్ జానీ మియా రాంపురం దూసరి గోపాలరావు దూసరి నేతాజీ పంగిడి బుజ్జా సైదా జగ్గయ్యపేట కోట బుచ్చలు పగిలపల్లి శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**-జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి**

**ఖమ్మం ( సూర్య ప్రతినిధి)** సాహసాన్ని ప్రదర్శించి ఆపదలో ఉన్న బాలబాలికలను రక్షించిన బాలలు స్వచ్ఛంద సంస్థలకు జిల్లా మహిళా శిశు వికలాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ 2025%-%26 సంవత్సరానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ అవార్డుల కొరకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి కీసర రాంగోపాల్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నూతన ఆవిష్కరణలు అసాధారణ ప్రతిభాపాటవాలు ఆటలు కళలు సాహిత్యం సామాజిక సేవ ధైర్య సాహస కార్యక్రమాలు తదితర అంశాలలో అవార్డులను అందజేయబడతాయని సంక్షేమ అధికారి తెలిపారు. ఈ అవార్డుల కోసం 5 ఏళ్ళు ఆ పైబడి 18 ఏళ్ళు లోపు ఉన్న బాలబాలికలు (31 జూలై 2025 నాటికి) ఉండాలని తెలిపారు.అవార్డును పొందేందుకు స్వచ్ఛంద సంస్థలు ఏడేళ్లు ఆపైన బాలబాలికల కొరకు అద్భుతంగా కృషి చేసి వారి జీవితాల్లో మార్పు తెచ్చినవై ఉండాలని సంక్షేమ అధికారి అన్నారు.అర్హులైన బాలబాలికలు, స్వచ్ఛంద సంస్థలు ఆన్ లైన్లో అవార్డ్స్ గవర్నమెంట్ ఇన్ అనే వెబ్ సైట్ లో 31 జూలై 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఇట్టి వెబ్ సైట్ నందు దరఖాస్తును సమర్పించిన వారు అట్టి దరఖాస్తు కాపీని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం కలెక్టరేట్ రెండవ అంతస్తు రూమ్ నె%శీ%. ఎస్ 31 వివి పాలెం ఖమ్మం నందు సమర్పించాలని జిల్లా సంక్షేమ అధికారి ఆ ప్రకటన లో పేర్కొన్నారు.

## మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించాలి : సీ ఓ లక్ష్మణ్



**గండిపేట్ : సూర్య ప్రతినిధి** ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా, జాగృతి మహిళా సమాఖ్య రాజేంద్రనగర్ సర్కిల్, మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని మార్కండేయ నగర్ మహిళా భవనంలో మంగళవారం ఒక ముఖ్యమైన సమావేశాన్ని నిర్వహించింది. మహిళా సాధికారత, ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశానికి కాలనీ పెద్దలు ఏర్వ సత్యనారాయణ నేత, పగిడిమర్రి సూర్యనారాయణ నేత, వీడెం రమేష్ నేత, కోట శ్యామ్ కుమార్ నేత, మామిడిశెట్టి శ్రీనివాస్ నేత, ఏర్వ కుమారస్వామి నేత, హాజరయ్యారు. సి ఓ లక్ష్మణ్ మాట్లాడుతూ... 18 ఏళ్లు పైబడిన మహిళలతో కొత్త మహిళా సంఘాలను ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ప్రభుత్వం మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, అలాగే సంఘంలోని సభ్యురాళ్లు ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 10 లక్షల ప్రమాద బీమా, రుణ బీమా వంటి ప్రయోజనాలను అందిస్తుందని ఆయన వివరించారు. మహిళల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏర్వ సత్యనారాయణ, పగిడిమర్రి సూర్యనారాయణ మాట్లాడుతూ...ఇలాంటి మహిళా శక్తి కార్యక్రమాలు ప్రతి కాలనీలో జరగాలని, మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఇవి ఎంతో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఈ ప్రయత్నాలకు తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జాగృతి మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ధనలక్ష్మి, కార్యదర్శి సంగి శెట్టి యాదమ్మ, కోశాధికారి మంగ, సహాయ కార్యదర్శి సౌందర్య, ఆర్‌పీ స్వర్ణలతతో పాటు ఇంద్ర, మాధవి, అనిత, మౌనిక, అపర్ణ, వెంకటమ్మ, మమత, రమణ, అరుణ వంటి పలు మహిళా సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి కేటీఆర్‌ను కలిసిన కొంపల్లి జగదీష్ నేత




**గండిపేట్ : సూర్య ప్రతినిధి** హైదరాబాద్‌లోని నందిని నగర్‌లో ఉన్న మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) వారి నివాసంలో మంగళవారం రాజేంద్రనగర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్‌కు చెందిన పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ..

పార్టీ బలోపేతానికి స్థానిక నాయకుల పాత్ర ఎంతో కీలకమని ప్రశంసించారు. స్థాయిలో కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తే, పార్టీ విజయం సునిశ్చితమని పేర్కొన్నారు. నాయకులు తమ వాడలో ప్రజల సమస్యలను తెలుసుకొని పార్టీ పట్ల నమ్మకాన్ని పెంచేలా పని చేయాలన్నారు. ఈ భేటీలో పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సమస్యల పరిష్కార మార్గాలు, కార్యకర్తల చురుకుదనం వంటి అంశాలపై చర్చ జరిగినట్టు అయన తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులు కొంపల్లి జగదీష్ మాజీ మంత్రి కేటీఆర్ తో భేటీ అనంతరం మాట్లాడుతూ... పార్టీ బలోపేతానికి తాము కృషి చేస్తామని తెలిపారు. తమ ప్రాంతంలోని ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ పట్ల ప్రజల్లో నమ్మకాన్ని మరింత పెంచేలా పని చేస్తామని వారు పేర్కొన్నారు. పార్టీ భవిష్యత్తు కార్యాచరణ, స్థానిక సమస్యల పరిష్కార మార్గాలు, కార్యకర్తల చురుకుదనం వంటి అంశాలపై కేటీఆర్ తో చర్చించినట్లు అయన తెలియజేశారు.

## పాఠాలు బోధించిన కలెక్టర్ అమ్మ

**ప్రభుత్వ కార్యాలయాల తనిఖీలిఅధికారులకు పలు సూచనలు**



మర్రిగూడ: (ప్రభాత సూర్య): నాంపల్లి: జిల్లా పరిపాలన అధికారి విధుల్లో నిత్యం బిజీగా ఉండే నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,, కాసేపు విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ టీచర్ గా మారారు ఈ అరుదైన ఘటన. నాంపల్లి మండలం లో చోటు చేసుకుంది

నాంపల్లి మండలంలో మంగళవారం రోజున పలు ప్రభుత్వ కార్యాలయాలు ఆకస్మికంగా తనిఖీ చేసి అధికారులకు పాలు సూచనలు చేశారు అంతకుముందు కలెక్టర్ కె జి బి వి నీ సందర్శించి విద్యార్థులకు ఆమె పాఠాలు బోధించారు అలాగే విద్యార్థులకు అందిస్తున్న విద్య, భోజనం, తదితర సౌకర్యాలు, సమస్యలను, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు అంతే కాకుండా విద్యార్థి తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు

## కొల్లూరు వద్ద గంజాయి తరలిస్తున్న నలుగురిని అదుపులోకి తీసుకున్న పోలీసులు



**శంకర్ పల్లి :** మోకిలా పోలీసులు, రాజేందర్ నగర్ జోన్ ఎస్వోటీ పోలీసుల టీం సంయుక్తంగా నిర్వహించిన ఆపరేషన్ లో నిషేధిత మాదక ద్రవ్యమైన గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను కొల్లూరు గేట్ సమీపంలోని బృందావనం గార్డెన్స్ వద్ద మంగళవారం అదుపులో తీసుకున్నారు. మోకిలా సిఐ వీరబాబు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఒరిస్సా రాష్ట్రం నుండి హైదరాబాద్ నగర శివారులో గల కార్మిక ప్రాంతాల్లో విక్రయించాలని ఉద్దేశంతో ఒరిస్సాకు చెందిన నలుగురు నిందితులు నిషేధిత గంజాయిని తరలిస్తుండగా మోకిలా, రాజేందర్ నగర్ జోన్ టీంలు సంయుక్తంగా మంగళవారం నలుగురును అదుపులోకి తీసుకొని 38 కిలోల గంజాయి,5 మొబైల్ ఫోన్లు రూ.2000 నగదును స్వాధీనం చేసుకున్నారని తెలిపారు. దశరథి ప్రధాన్ అలియాస్ దాసు, సీబా నా హక్, అలియాస్ సిబ్రామ్ నా హాక్, నీలు మండల్, సాగర్ సస్మాల్ లను డిమాండ్ చేసి కోర్టుకు తరలించామని తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో యువ వికాస్ కార్యక్రమం




**చౌటుప్పల్.జులై 8. ప్రభాతవార్త:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రం, లక్కారం గ్రామ పరిధిలోని ఆదర్శ పాఠశాలలో మంగళవారం లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదనమోహన్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు అవేర్నెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మోటివేటర్ కోట్ల సాయికిరణ్, మోటివేటర్ ట్రైనర్ కొండపల్లి రేణుక లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్య ద్వారా అందుకోవాల్సిన విజయావకాశాలను విద్యార్థులకు వివరించారు. నేడు ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి చేరుకొని మీ తర్వాత వచ్చే విద్యార్థులకు ఆదర్శంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సరస్వతి, లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ పి.శ్రీనివాస్ చారి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు టీ జగన్నాథ్, కార్యదర్శి ఎం డి అత్తర్ పాషా, ట్రెజరరీ ఎస్ మంగయ్య, రామ్ రెడ్డి కామిశెట్టి భాస్కర్ పోలోజు రాజు చారి పాల్గొన్నారు.

# గోడ తీస్తే 3.. మూస్తే 8 కి.మీ..

# అడ్డుగోడపై 'హైడ్రా' కొరడా, 25 వేల మందికి ఊరట




**వరంగల్ :** గ్రేటర్ హైదరాబాద్‌లో అక్రమణల తొలగింపునకు హైడ్రా కఠిన చర్యలు తీసుకుంటోంది. మెరుగైన రవాణా సౌకర్యాల కోసం వందల నిర్మాణాలను కూల్చివేసింది. నిబంధనలకు విరుద్ధంగా రోడ్లకు అడ్డుగా గోడలు కట్టిన గేటెడ్ కమ్యూనిటీలపై హైడ్రా చర్యలు మొదలుపెట్టింది. తాజాగా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మల్లంపేట-బాచుపల్లి మధ్య ప్రణీత్ ఆంటిల్యా కాలనీ కట్టిన అడ్డుగోడను హైడ్రా తొలగించింది. హెచ్ఎండీఏ నిబంధనల ప్రకారం ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని.. దారిని అడ్డుకోవద్దని అధికారులు స్పష్టం చేయడంతో ప్రజల ఏళ్లనాటి పోరాటానికి న్యాయం దక్కింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. ఇప్పటికే వందల ఇండ్లు, నిర్మాణాలను నేలమట్టం చేసింది. ప్రజలకు మెరుగైన రవాణా సదుపాయాలు కల్పించేందుకు హైడ్రా కీలక నిర్ణయాలు తీసుకుంటోంది. నగరంలోని పలు గేటెడ్ కమ్యూనిటీలు, ప్రైవేట్ వెంచర్లు నిబంధనలకు విరుద్ధంగా రోడ్లకు అడ్డంగా గోడలు నిర్మించడం వల్ల ప్రజలు దీర్ఘకాలంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పలు కాలనీల్లో అడ్డగోడలను కూల్చివేసి, దారులు లేని ప్రాంతాలకు రోడ్లు నిర్మిస్తోంది. తాజాగా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా దుండిగల్ మండలంలోని మల్లంపేట- బాచుపల్లి మధ్య నెలకొన్ని ఓ దారి వివాదానికి పరిష్కారం చూపింది. ఔటర్ రింగ్ రోడ్డు ఎగ్జిట్ 4 నుంచి మల్లంపేట, బాచుపల్లి క్రాస్‌రోడ్స్ మీదుగా ప్రగతినగర్‌కు చేరుకోవడానికి ఉన్న సులభమైన మార్గానికి ప్రణీత్ ఆంటిల్యా అనే కాలనీ నివాసులు అడ్డుగా గోడ కట్టడంతో వేలాది మంది ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వాస్తవానికి ఔఆర్ఆర్ ఎగ్జిట్ నుంచి ప్రగతినగర్‌కు కేవలం 3 కిలోమీటర్ల దూరం మాత్రమే ఉంటుంది. అయితే ప్రణీత్ ఆంటిల్యా కట్టిన అడ్డుగోడ కారణంగా సుమారు 25,000 మందికి పైగా ప్రజలు 8 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది. మల్లంపేట గ్రామ ప్రజలతో పాటు, ప్రణీత్ లీఫ్ కాలనీ, ఆకాష్ వెంచర్, డ్రీం వ్యాలీ కాలనీ, గ్రీన్‌పార్కు కాలనీ, సాయినగర్ కాలనీ, బృందావన్ కాలనీ, ఏపీఆర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీ, లక్ష్మి శ్రీనివాస్ కాలనీ, హెచ్ ఎండీఏ తో పాటు మరిన్ని కాలనీల వాసులు ఈ అడ్డుగోడ తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. గోడ తొలగిస్తే 40 నుంచి 60 అడుగుల వెడల్పుతో కూడిన దారి లభిస్తుందని వారు పేర్కొంటున్నారు. గతంలో ఈ ప్రాంతం గుండా బండ్ల బాట ఉండేదని స్థానికులు గుర్తు చేస్తున్నారు. ఈ మేరకు హైడ్రాకు ఫిర్యాదు చేశారు.ప్రణీత్ ఆంటిల్యా నివాసులు మాత్రం తమ కాలనీ గుండా రాకపోకలు పెరిగితే ఇబ్బందులు పడతామని, తమకు గోస మొదలవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ వివాదంపై స్పందించిన హైడ్రా... లోతైన పరిశీలన చేసింది. హెచ్ ఎండీఏ అనుమతులు పరిశీలించగా.. ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని స్పష్టమైంది. అనుమతుల్లో 7వ అంశం ప్రకారం.. నివాస ప్రాంతాలకు చుట్టూ ప్రహరీ నిర్మించరాదని, ముఖ్యంగా రహదారులకు అడ్డంగా గోడలు నిర్మించరాదని, పక్కన ఉన్న కాలనీవాసులకు దారి చూపాలని స్పష్టంగా ఉంది.ఈ నిబంధనల ఆధారంగా హైడ్రా ఇటీవల అక్కడి ప్రహరీలను తొలగించింది. అయితే ప్రణీత్ ఆంటిల్యా కాలనీ వాసుల అభ్యంతరాలతో మరింత లోతుగా అధ్యయనం చేసింది. రెవెన్యూ అధికారులు కూడా ప్రణీత్ ఆంటిల్యా నివాసాల మధ్య నుంచే గతంలో బండ్ల దారి ఉండేదని ధృవీకరించారు. నిజాంపేట మున్సిపల్ అధికారులు కూడా ఇది గేటెడ్ కమ్యూనిటీ కాదని నిర్ధారించారు. దీంతో హైడ్రా, మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఇరుపక్షాలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రణీత్ ఆంటిల్యా గేటెడ్ కమ్యూనిటీ కాదని, దారి ఇవ్వాల్సిందేనని స్పష్టంగా నిర్ణయించారు. ఈ నిర్ణయంతో మల్లంపేట ప్రజల ఏళ్ల నాటి పోరాటానికి న్యాయం దొరికింది.

# కార్పొరేషన్‌లో విలీనం కానున్న మేడ్చల్ జిల్లా



**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరో కొత్త రూపు సంతరించుకోనుంది. ఇప్పటికే 24 నియోజకవర్గాలు, 150 డివిజన్లతో విస్తరించి ఉన్న గ్రేటర్ లో తాజాగా గ్రామ పంచాయతీలు లేని జిల్లాగా రూపుదిద్దుకున్న మేడ్చల్ జిల్లాలోని మున్సిపాలిటీలను విలీనం చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మేడ్చల్ జిల్లాలో ఇప్పటికే ఉన్న 10 మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లతో పాటు, కొత్తగా ఏర్పడిన 3 మున్సిపాలిటీలు కూడా గ్రేటర్‌లో భాగం కావడం వల్ల హైదరాబాద్ సరిహద్దులు మరింత విస్తరించి, మహానగర అభివృద్ధి వేగంగా జరుగుతుందని అధికారులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరానికి ఆనుకుని వేగంగా విస్తరిస్తున్న మేడ్చల్ జిల్లా రూపు రేఖలు మారిపోనున్నాయి. మరింత వేగంగా ఆ జిల్లా అభివృద్ధి చెందనుంది. మేడ్చల్ జిల్లాను పూర్తిగా గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో విలీనం చేసేందుకు పురపాలక శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. వేగవంతమైన అభివృద్ధి కోసం, ముఖ్యంగా సికింద్రాబాద్ నుంచి తూంకుంట, అలాగే సికింద్రాబాద్ నుంచి కొంపల్లి వరకు నిర్మించనున్న ఎలివేటెడ్ కారిడార్ల పనులను వేగంగా పూర్తిచేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.మేడ్చల్ జిల్లా పరిధిలో ఇప్పటికే 4 శాసనసభ నియోజకవర్గాలు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్నాయి. వీటికి అదనంగా జిల్లాలో 10 మున్సిపాలిటీలు, 4 కార్పొరేషన్లు ఉన్నాయి. వీటిని మినహాయిస్తే కేవలం 34 పంచాయతీలు మాత్రమే ఉండగా.. వాటిని కూడా కలిపి 3 కొత్త మున్సిపాలిటీలుగా (అలియాబాద్, మూడుచింతలపల్లి, ఎల్లంపేట) మార్చారు. దీంతో మేడ్చల్ జిల్లా ఇకపై గ్రామాలు లేని జిల్లాగా రూపుదిద్దుకుంది. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల రికార్డులను పురపాలక శాఖకు అప్పగించారు. పంచాయతీల్లో కార్యదర్శులుగా పనిచేసినవారు, ఎంపీడీవోలను నేరుగా పురపాలక శాఖలో విలీనం చేస్తున్నారు. వారి సర్వీస్ సంవత్సరాలను పరిగణనలోకి తీసుకుంటున్నారు. సిబ్బంది ఎక్కువగా ఉన్న మున్సిపాలిటీల్లో పంచాయతీరాజ్ శాఖ సిబ్బందిని మాతృశాఖకు పంపుతున్నారు. పంచాయతీల్లో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసిన వారికి వార్డుల్లో పనివిధానం, ఇతర కార్యకలాపాలను బట్టి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. సర్వే లెక్కలు, పన్నుల వసూళ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పనిచేసిన అవుట్‌సోర్సింగ్ సిబ్బందికి కూడా ఉద్యోగాలు ఇస్తున్నారు. అయితే, 34 పంచాయతీలు మున్సిపాలిటీలుగా మారడంతో ఉపాధి హామీ పథకం ఇకపై ఈ ప్రాంతాలకు వర్తించదు. మేడ్చల్ జిల్లాలో 17 వేల జాబ్ కార్డులుండగా.. క్రియాశీలకంగా పనిచేసే 6 వేల మందికి ఏటా రూ.3 కోట్ల వరకు చెల్లించేవారు. ఉపాధి హామీ లేనందున, మున్సిపల్ అధికారులు హరితవనాల అభివృద్ధి నిధుల కింద మొక్కలు నాటించి కూలీ చెల్లించే ప్రత్యామ్నాయాన్ని సిద్ధం చేశారు. జిల్లా గ్రేటర్‌లో విలీనం కావడం వల్ల మౌలిక సదుపాయాల కల్పన, పారిశుద్ధ్యం, తాగునీరు వంటి సేవలు మెరుగుపడతాయి. సికింద్రాబాద్-తూంకుంట, సికింద్రాబాద్-కొంపల్లి ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణ పనులు మరింత వేగంగా పూర్తవుతాయి. ఇది ఉత్తర హైదరాబాద్‌లో ట్రాఫిక్ రద్దీని గణనీయంగా తగ్గిస్తుంది. గ్రేటర్‌లో విలీనం అయిన తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి అర్బన్ డెవలప్‌మెంట్ కింద వచ్చే నిధులు మేడ్చల్ జిల్లాకు సులభంగా అందుబాటులోకి వస్తాయి. అర్బన్ బాడీగా మారిన తర్వాత ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందుతాయి. వ్యర్థాల నిర్వహణ, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు మెరుగుపడతాయి.ఈ విలీనం ప్రతిపాదన చాలా కాలంగా ఉన్నప్పటికీ, ఇప్పుడు ఎలివేటెడ్ కారిడార్ల పనుల వేగం దృష్ట్యా ఇది ఆచరణ రూపం దాల్చుతోంది. ఈ నిర్ణయం మేడ్చల్ జిల్లా భవిష్యత్ అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# బిజినెస్

# భారీగా పెరిగిన బంగారం ధరలు

## తక్కువ పని గంటలు..ఎక్కువ ఉత్పత్తి



సాంకేతిక పరిజ్ఞానం, అభివృద్ధి చెందిన దేశాలు తమ కార్మికులు, ఉద్యోగులపై పని భారాన్ని తగ్గిస్తుంటే.. దీనికి భిన్నంగా భారత్‌లో కార్మికులపై పని గంటలను మరింత పెంచుతూ బానిసలను చేసే ప్రయోగాలు ముమ్మరం చేస్తున్నారు. జపాన్‌లో దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ పని గంటల తగ్గింపు ప్రయోగంతో భారీగా ఉత్పత్తి పెరిగింది. మైక్రోసాఫ్ట్ 2019 ఆగస్టులో "వర్క్-లైఫ్ ఛాయిస్ ఛాలెంజ్ సమ్మర్ 2019" అనే ప్రయోగాన్ని జపాన్‌లో నిర్వహించింది. ఇందులో ఉద్యోగులకు వారానికి నాలుగు రోజుల పని విధానాన్ని అమలు చేసింది. ఐదవ రోజు పైగా చెల్లింపు సెలవుగా ఇచ్చింది. ఈ ప్రయోగం 2,300 మంది ఉద్యోగులపై నిర్వహించబడింది. ఫలితంగా ఉత్పాదకత 40 శాతం పెరిగింది. ఇది "లెస్ టైమ్, మోర్ అవుట్‌పుట్ (తక్కువ సమయం, ఎక్కువ ఉత్పత్తి)" సూత్రాన్ని రుజువు చేసింది. ఈ కార్యక్రమం జపాన్‌లోని సుదీర్ఘ పని గంటల సంస్కృతిని సవాలు చేయడానికి రూపొందించింది. ఇక్కడ "కరోషి" (అధిక పని వల్ల మరణం) ఒక తీవ్రమైన సమస్యగా ఉండటంతో మైక్రోసాఫ్ట్ ఈ కొత్త విధానాన్ని ప్రయోగించింది. దిగ్గజ ఐటి కంపెనీ మైక్రోసాఫ్ట్ ప్రయోగ వివరాలు.. ఉద్యోగులకు శుక్రవారాలు సెలవు ప్రకటించారు. అలాగని వారి జీతంలో ఎటువంటి కోత పెట్టలేదు. సమావేశాలను 30 నిమిషాలకు పరిమితం చేశారు. ఆన్‌లైన్ సమావేశాలను ప్రోత్సహించడం ద్వారా పని సామర్థ్యాన్ని మెరుగుపరిచారు. ఫలితంగా సమావేశాల సంఖ్య 46 శాతం తగ్గింది. ఉద్యోగులు పనిలో ఎక్కువ దృష్టి కేంద్రీకరించారు. సగటు ఉద్యోగి ఉత్పాదకత, అమ్మకాలు 39.9 శాతం పెరిగింది. విద్యుత్ వినియోగం 23.1 శాతం తగ్గింది. కాగితం ముద్రణ 58.7 శాతం తగ్గడంతో పర్యావరణ ప్రయోజనాలు పెరిగాయి.

## పెరగనున్న రీఛార్జ్ ప్లాన్స్ ధరలు..



2024 జులైలో టెలికాం సంస్థలు మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచాయి. ఏడాదిగా అవే ప్లాన్లు కొనసాగుతున్నాయి. మరో ఆరు నెలలో 5జీ నెట్‌వర్క్‌కు అనువుగా ధరల పెంపు ఉండొచ్చని జెఫ్రీస్ అంచానా వేస్తోం ది. ఇప్పటికే మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలు ఎక్కువగా ఉన్నాయని బాధపడుతున్నారా? అయితే మీకు మరింత బ్యాడ్ న్యూస్. ఈ ఏడాది డిసెంబర్ నాటికి జియో, ఎయిర్‌టెల్ మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలు 10 నుంచి 12 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని ప్రముఖ బ్రోకరేజీ సంస్థ జెఫ్రీస్ అంచానా వేసింది. 2024 జులైలో టెలికాం సంస్థలు మొబైల్ రీఛార్జ్ ప్లాన్ల ధరలను పెంచాయి. ఏడాదిగా అవే ప్లాన్లు కొనసాగుతున్నాయి. మరో ఆరు నెలలో 5జీ నెట్‌వర్క్‌కు అనువుగా ధరల పెంపు ఉండొచ్చని జెఫ్రీస్ అంచానా వేస్తోంది. మొబైల్ కనెక్షన్ల సంఖ్య ఈ ఏడాది మే నెల నాటికి 108 కోట్లకు చేరింది. గత 29 నెలల్లో ఇదే గరిష్ట స్థాయి. ఈ కనెక్షన్లలో రిలయన్స్ జియో మార్కెట్ వాటా 53 శాతం కాగా, ఎయిర్‌టెల్ మార్కెట్ షేర్ 36 శాతం. మే నెలలో రిలయన్స్ జియోకు 55 లక్షల మంది వినియోగదారులు అదనంగా పెరిగారు. అలాగే ఎయిర్‌టెల్‌కు 13 లక్షల మంది చందాదారులు జత కలిశారు. ఈ మేరకు వోడాఫోన్ ఐడియా నుంచి వినియోగదారులు భారీగా ఈ రెండు టెలికాం నెట్‌వర్క్‌లకు మారిపోయారు. జియో, ఎయిర్‌టెల్ సంస్థలకు అదనంగా వినియోగదారులు పెరుగుతున్నందున ధరలు పెంచేందుకు ఇదే అనువైన సమయమని జెఫ్రీస్ అంచనా వేసింది. దీంతో ప్రస్తుతం ఉన్న ప్లాన్‌తో పోల్చుకుంటే 10 నుంచి 12 శాతం మేర ధరలు పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. వేగం, డేటా వినియోగం, సమయం ఆధారంగా ధరలను పెంచుతారని అంచనా వేస్తోంది.

భౌగోళికంగా ఉద్రిక్త పరిస్థితుల కారణంగా బంగారం ధరలు దిగి వస్తుండగా, ఉదయం తగ్గినట్లే తగ్గి కొన్ని గంటల్లోనే బంగారం ధరలు భారీగా పెరిగాయి. గత వారం రోజులుగా లక్ష రూపాయలను దాటేసిన బంగారం.. తరవాత తగ్గుముఖం పట్టింది. కానీ ఈ రోజు పది గంటల సమయానికి భారీగా ఎగబాకింది. ఈ మధ్య కాలంలో బంగారం ధరలు ఒకింత భారీగా పెరిగాయి. దీంతో ప్రజలు, పెట్టుబడిదారులు ఈ ధరల పై ఎంతో ఆసక్తి చూపిస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఎన్నో ఆర్థిక అంశాల కారణంగా బంగారం ధరలు పెరుగుతున్నాయి. దీనితో పాటు భారతదేశంలో కూడా బంగారం ధరలు ఎక్కువగా పెరుగుతున్నాయి. భారతదేశంలో బంగారం ధరలు ప్రతిరోజూ మారుతూ ఉంటాయి. ప్రస్తుతం, 24 క్యారెట్ బంగారం ధర రూ.98,840 వరకు ఉండగా, 22 క్యారెట్ బంగారం ధర రూ.90,600 వద్ద ఉంది. ఈ ధరలు కొన్ని నగరాల్లో మరింత ఎక్కువగా ఉండవచ్చు. ఎందుకంటే వాటి ఆఫర్-డిమాండ్, ట్యాక్స్ తదితర కారణాల వల్ల మార్పులు ఉండవచ్చు. అయితే ఇదే బంగారం ఉదయం గంటల సమయానికి చూస్తే రూ.98,290 ఉండేది. అంటే గతం రోజుతో పోలిస్తే భారీగా తగ్గుముఖం పట్టింది. కానీ కొన్ని గంటల్లోనే తులంపై ఏకంగా రూ.550 వరకు ఎగబాకింది. గ్లోబల్ ఆర్థిక పరిస్థితులు. ప్రపంచంలో ఉన్న ఆర్థిక సంక్షోభాలు, యుఎస్ డాలర్ విలువ తక్కువవడం, ఇన్ఫ్లేషన్ కారణంగా బంగారం ధరలు పెరిగాయి. బంగారం అంటే ఫిజికల్ ఆస్తి అని భావించే పెట్టుబడిదారులు, నష్టాల నుంచి రక్షణ కోసం ఎక్కువగా బంగారం కొనుగోలు చేస్తున్నారు. ఆర్థిక మాంద్యం, లేదా మార్కెట్ సంక్షోభం



పరిస్థితులను ఎదుర్కొనే దృక్కోణం నుంచి భవిష్యత్తులో బంగారం ధరలు ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్లు ఆర్థిక వేత్తలు భావిస్తున్నారు. అగ్నేయ ఆసియాలో బంగారం తవ్వకాలు తగ్గడం, ఇంకా కొన్ని ఇతర పర్యావరణ కారణాలు కూడా బంగారం ధరలకు ప్రభావం చూపుతుంటాయి. పెళ్లిళ్ల మార్కెట్. బంగారం ధరలు పెరగడం వల్ల, పెళ్లిళ్ల ఆభరణాల కొనుగోలులో కొంత మందికి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పెళ్లిళ్లు జరుగుతున్నప్పుడు బంగారం కొనుగోలు చేసే వారికీ ఈ ధరలు సవాలుగా మారాయి. పెట్టుబడి అవసరం. బంగారం ధరలు పెరిగితే, పెట్టుబడుల కోసం బంగారం కొనుగోలు చేయాలని ఆలోచిస్తున్న వ్యక్తులు, ఇప్పుడు మరింత సమీక్ష చేసి, ముందుగా నిర్ణయం తీసుకుంటున్నారు. ఆర్థిక మాంద్యం వలన ఇతర ఆస్తుల ధరలు క్రమంగా తగ్గడంతో బంగారం పై ఎక్కువగా పెట్టుబడులు పెట్టాలని ఆలోచించే వారు సంఖ్య పెరిగింది. మీరు బంగారం కొనుగోలు చేసేందుకు లేదా పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి ఉంటే, తాజా ధరలు, మార్కెట్ ట్రెండ్స్‌ను గమనించటం అవసరం.

# 34 కి.మీ మైలేజీ ఇచ్చే ఈ చౌక కారుపై లక్ష రూపాయల తగ్గింపు

మారుతి సుజుకి ఈ కారు డ్యూయల్ టోన్ ఎక్స్టీరియర్ తో వస్తుంది. ఈ కారులో స్మార్ట్ ప్లే నావిగేషన్ తో పాటు స్మార్ట్ ప్లే స్టూడియో కూడా ఉంది. ఈ కారులో 4 స్పీకర్లు కూడా ఉన్నాయి. మారుతి సుజుకి ఈ నెలలో తన అరీనా అవుట్‌లెట్‌ల ద్వారా విక్రయించే మోడళ్లపై డిస్కౌంట్లను అందిస్తోంది. ఈ వాహనాల జాబితాలో మారుతి సుజుకి వాగన్ ఆర్ పేరు కూడా ఉంది. ఈ బెస్ట్ సెల్లింగ్ హ్యాచ్‌బ్యాక్‌పై భారీ డిస్కౌంట్‌ను అందిస్తోంది కంపెనీ. వాగన్ ఆర్ ఎల్ఎక్స్ఐ 1.0 పెట్రోల్ మాన్యువల్ వేరియంట్, వాగన్ ఆర్ ఎల్ఎక్స్ఐ సిఎన్జి మాన్యువల్ పై అత్యధిక డిస్కౌంట్ రూ.1.05 లక్షలుగా ఉంది. దీనితో పాటు వాగన్ ఆర్ 1.0ఎల్ పెట్రోల్ మాన్యువల్ పై రూ.95 వేలు, వాగన్ ఆర్ 1.0ఎల్ పెట్రోల్ ఎఎమ్‌టి పై రూ.1 లక్ష, వాగన్ ఆర్ 1.2ఎల్ పెట్రోల్ మాన్యువల్ పై రూ.95 వేలు, వాగన్ ఆర్ 1.2ఎల్ పెట్రోల్ ఎఎమ్‌టి పై రూ.1 లక్ష డిస్కౌంట్ అందుబాటులో ఉంది. సీఎన్‌జీ మోడల్ మైలేజీ లీటర్‌కు 34 వరకు ఇవ్వనుంది. మారుతి వాగన్ ఆర్ జపనీస్ ఆటోమేకర్ల అత్యంత ప్రజాదరణ పొందిన హ్యాచ్‌బ్యాక్ కారు. మారుతి వాగన్ ఆర్ ఎక్స్-షోరూమ్ ధర రూ. 5,78,500 లక్షల నుండి ప్రారంభమవుతుంది. దీని టాప్ స్పెక్ వేరియంట్‌ను కొనుగోలు చేయడానికి మీరు రూ. 7,61,500 చెల్లించాల్సి ఉంటుంది. మారుతి వ్యాగన్ ఆర్ 1197 సిసి, కె12ఎన్, 4-సిలిండర్ ఇంజిన్‌తో అమర్చబడి ఉంటుంది. ఈ కారులోని ఈ ఇంజిన్ 6,000 ఆర్‌పిఎమ్ వద్ద 66 కిలోవాట్ లేదా 89.73 పిఎస్‌ల శక్తిని, 4,400 ఆర్‌పిఎమ్ వద్ద 113 ఎన్ఎమ్‌ల టార్క్‌ను ఉత్పత్తి చేస్తుంది. మారుతి సుజుకి ఈ కారు డ్యూయల్ టోన్ ఎక్స్టీరియర్ తో వస్తుంది. ఈ కారులో స్మార్ట్ ప్లే నావిగేషన్ తో పాటు స్మార్ట్ ప్లే స్టూడియో కూడా ఉంది. ఈ కారులో 4 స్పీకర్లు కూడా ఉన్నాయి. ఈ కారులో ఆటో గేర్ షిఫ్ట్ టెక్నాలజీ కూడా ఉంది. వాగన్ ఆర్‌లో వాలులపై




ప్రయాణించడానికి హిల్ హోల్డ్ అసిస్ట్ ఫీచర్ ఉంది. ఇప్పుడు భద్రత కోసం ఈ కారులో 6 ఎయిర్ బ్యాగ్స్ ఫీచర్ కూడా చేర్చింది కంపెనీ.

# శ్రీలంక జట్టు ప్రకటన.. స్టార్ ప్లేయర్లు రీ ఎంట్రీ

బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు 17 మందితో సభ్యులతో కూడిన తమ జట్టును శ్రీలంక క్రికెట్ మంగళవారం ప్రకటించింది. ఈ జట్టుకు చరిత్ అసలంక సారథ్యం వహించనున్నాడు. కాగా గత కొంతకాలంగా జాతీయ జట్టుకు దూరంగా ఉంటున్న స్టార్ ఆల్‌రౌండర్లు దసున్ షనక చమిక కరుణరత్నేలకు సెలక్టర్లు తిరిగి పిలుపునిచ్చారు. అదేవిధంగా యువ పేసర్ ఎషాన్ మలింగకు తొలిసారి లంక టీ20 జట్టులో చోటు దక్కింది. ఐపీఎల్, సౌతాఫ్రికా టీ20 వంటి ఫ్రాంచైజీ లీగ్స్‌లో మలింగ అద్భుతమైన ప్రదర్శనతో సెలక్టర్లను ఆకట్టుకున్నాడు. ఈ క్రమంలోనే అతడిని సెలక్టర్లు టీ20 జట్టులోకి తీసుకున్నారు. మలింగకు డెత్‌లో బౌలింగ్ చేసే సత్తా ఉంది. ఇక ఈ జట్టులో కెప్టెన్ అసలంకతో కుశాల్ మెండిస్, నిస్సాంక, కమిందు మెండిస్ వంటి స్టార్ బ్యాటర్లు ఉన్నారు. బౌలింగ్ విభాగంలో మతీషా పతిరాన, వానిందు హసరంగా, నువాన్ తుషారా వంటి కీలక ప్లేయర్లు ఉన్నారు. కాగా ఈ సిరీస్ టీ20 వరల్డ్‌కప్-2026 సన్నాహాల్లో భాగంగా జరగనుంది. ఇరు




జట్ల మధ్య టీ20 సిరీస్ జూలై 10 నుంచి ప్రారంభం కానుంది. కాగా వచ్చే ఏడాది జరగనున్న పొట్టి ప్రపంచకప్‌నకు శ్రీలంక, భారత్‌లు సంయుక్తంగా ఆతిథ్యమివ్వనున్నాయి. ఇక ఇప్పటికే మూడు వన్డేల సిరీస్‌లో శ్రీలంక, బంగ్లా జట్లు చెరో విజయంతో సమంగా ఉన్నాయి. సిరీస్ ఫలితాన్ని తేల్చే మూడో వన్డే పల్లెకలే వేదికగా మంగళవారం జరుగుతోంది.

**బంగ్లాతో టీ20 సిరీస్‌కు శ్రీలంక జట్టు**

చరిత్ అసలంక (కెప్టెన్), పాతుమ్ నిస్సాంక, కుసల్ మెండిస్, దినేష్ చండిమల్, కుసల్ పెరీరా, కమిందు మెండిస్, అవిష్క ఫెర్నాండో, దసున్ షనక, దునిత్ వెల్లలగే, వనిందు హసరంగా, మహేశ్ తీక్షణ, జెఫ్రీ వందేర్సే, చమిక కరుణరత్నే, మతీషా పతిరనా, నువాన్ తుషార, బినుర ఫెర్నాండో, ఎషాన్ మలింగ.

## అతడు కోహ్లి, టెండుల్కర్ స్థానాన్ని భర్తీ చేస్తున్నాడు: ఇంగ్లండ్ మాజీ బ్యాటర్

టీమిండియా టెస్టు కెప్టెన్ శుబ్‌మన్ గిల్‌పై ఇంగ్లండ్ మాజీ బ్యాటర్ మార్క్ బుచర్ ప్రశంసలు కురిపించాడు. మిడిలార్డర్‌లో కీలకమైన నాలుగో స్థానంలో చక్కగా రాణిస్తున్నాడని.. సచిన్ టెండుల్కర్, విరాట్ కోహ్లిల స్థానాన్ని అతడు భర్తీ చేస్తున్నాడని కొనియాడాడు. తీవ్రమైన ఒత్తిడిలోనూ బ్యాటర్‌గా అదరగొడుతున్నాడని.. మంచినీళ్లప్రాయంలా పరుగుల వరద పారిస్తున్నాడని ప్రశంసించాడు. ఇంగ్లండ్ పర్యటన సందర్భంగా గిల్ భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా తన ప్రయాణం మొదలుపెట్టిన విషయం తెలిసిందే. టెండుల్కర్- ఆండర్సన్ ట్రోఫీలో భాగంగా ఐదు టెస్టుల సిరీస్‌లో తొలుత టీమిండియాను ఓటమి పలకరించింది. లీడ్స్‌లో శుబ్‌మన్ గిల్ సహా కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, రిషభ్ పంత్ (రెండు సెంచరీలు) శతక్కొట్టినా.. బౌలింగ్, ఫీల్డింగ్ వైఫల్యం వల్ల ఓటమిపాలైంది. అయితే, రెండో టెస్టులో మాత్రం ఆ తప్పిదాన్ని పునరావృతం చేయలేదు. మరోసారి బ్యాటర్‌గా దుమ్ములేపిన గిల్.. కెప్టెన్‌గానూ అదరగొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా తొలి ఇన్నింగ్స్‌లో డబుల్ సెంచరీ (269) కొట్టిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. రెండో ఇన్నింగ్స్‌లో భారీ శతకం (161)తో అలరించాడు.




సారథిగానూ తనదైన వ్యూహాలతో ముందుకు సాగి జట్టుకు చారిత్రాత్మక? విజయం అందించాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇంగ్లండ్‌ను ఏకంగా 336 పరుగులతో ఓడించిన భారత్.. ఈ వేదికపై తొలిసారి విజయభేరి మోగించింది. ప్రస్తుతానికి సిరీస్‌ను 1-1తో సమం చేసింది. ఈ నేపథ్యంలో శుబ్‌మన్ గిల్‌ను ఉద్దేశించి మార్క్ బుచర్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "క్రీడా ప్రపంచంలో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ఉండటం కంటే ఒత్తిడితో కూడిన బాధ్యత మరొకటి ఉండదు. ప్రతీ అడుగును నిశితంగా పరిశీలిస్తూ విమర్శలు చేస్తూ ఉంటారు. బ్యాటింగ్ ఆర్డర్‌లో కోహ్లి, టెండుల్కర్ స్థానాన్ని గిల్ భర్తీ చేస్తున్నాడని ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అతడిపై ప్రస్తుతం తీవ్రమైన ఒత్తిడి ఉంది. అయినా సరే.. మంచినీళ్లప్రాయంగా తన పని చేసుకుంటూ పోతున్నాడు. కొత్త బాధ్యతను ఎంతో చక్కగా, సౌకర్యవంతంగా నిర్వర్తిస్తున్నాడు" అని గిల్‌పై బుచర్ ప్రశంసల జల్లు కురిపించాడు. ఇండియా టుడేతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు. కాగా భారత్- ఇంగ్లండ్ మధ్య మూడో టెస్టు (జూలై 10-14)కు లార్డ్స్ వేదిక.

# స్పోర్ట్స్

## బ్రియాన్ లారా రికార్డును ఎందుకు బ్రేక్ చేయలేదంటే.. ముల్డర్ ఏం చెప్పాడో తెలుసా?



బులవాయో: జింబాబ్వేతో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా తాత్కాలిక కెప్టెన్ వియాన్ ముల్డర్ 367 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. త్రిశతకంతో ఆకట్టుకున్న ముల్డర్.. తృటిలో బ్రియాన్ లారా రికార్డును బ్రేక్ చేసే అవకాశాన్ని వదులుకున్నాడు. టెస్టుల్లో లారా అత్యధికంగా 401 రన్స్ చేశాడు. అయితే ఆ రికార్డును బ్రేక్ చేసే అవకాశం ఉన్నా.. ముల్డర్ మాత్రం ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఎందుకు ఇన్నింగ్స్ డిక్లేర్ చేయాల్సి వచ్చిందో చెప్పిండు. బ్రియాన్ లారా మీద ఉన్న గౌరవం వల్లే తమ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసినట్లు చెప్పాడు. దక్షిణాఫ్రికా తన తొలి ఇన్నింగ్స్‌లో 626 రన్స్ చేయగా, ఫస్ట్ ఇన్నింగ్స్‌లో జింబాబ్వే 170 రన్స్‌కే ఆలౌటైంది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో వికెట్ నష్టానికి 51 రన్స్ చేసింది. బ్రియాన్ లారా ఓ లెజెండరీ ప్లేయర్ అని, అతను 410 రన్స్ స్కోర్ చేశాడని, ఆ స్థాయి ఆటగాడి రికార్డును అలాగే ఉంచడం గౌరవప్రదంగా ఉంటుందని ముల్డర్ తెలిపాడు. ఒకవేళ మళ్లీ 400 రన్స్ స్కోర్ చేసే ఛాన్స్ వస్తే ఇలాగే చేయనున్నట్లు చెప్పాడు. తను తీసుకున్న నిర్ణయాన్ని కోచ్ శుక్రి కాన్‌రాడ్‌కు చెప్పినట్లు తెలిపాడు. తాను కూడా అదే చెప్పాడని, ఆ రికార్డు లెజెండ్ వద్దే ఉండనివ్వు అని, నా భవిష్యత్తు ఎలా ఉంటుందో చెప్పలేం, కానీ బ్రియాన్ లారా రికార్డు ఆయన ఖాతాకే ఉంటే సరిపోతుందన్నాడు. గతంలో దక్షిణాఫ్రికా ప్లేయర్ హసీమ్ ఆమ్లా అత్యధికంగా టెస్టుల్లో 311 రన్స్ చేశాడు. ఆ రికార్డును ముల్డర్ బ్రేక్ చేశాడు. 2012లో ఓవల్‌లో ఇంగ్లండ్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆమ్లా ఆ స్కోరు చేశాడు. ట్రిపుల్ సెంచరీ చేసిన రెండవ సౌతాఫ్రికా ప్లేయర్‌గా ముల్డర్ నిలిచాడు. అత్యంత వేగంగా త్రిశతకం చేసిన రెండో బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పాడు. ముల్డర్ 297 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ చేయగా, వీరేంద్ర సెహ్వాగ్ 278 బంతుల్లో ట్రిపుల్ సెంచరీ కొట్టాడు. ముల్డర్ తన ఇన్నింగ్స్‌లో 334 బంతులు ఆడాడు. దాంట్లో 49 ఫోర్లు, నాలుగు సిక్సర్లు ఉన్నాయి.

# బ్లాక్ డ్రెస్సులో అందాలతో మతిపోగొడుతున్న సందీప ధార్..





## రవితేజ ఫ్యామిలీ నుంచి మరో హీరో.. ఫస్ట్ లుక్ అదిరిపోయింది

హీరో రవితేజ సోదరుడు, నటుడు రఘు కుమారుడు మాధవ్ హీరోగా నటిస్తున్న చిత్రానికి 'మారెమ్మ' అనే టైటిల్ ఖరారు చేశారు. మంచాల నాగరాజ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో దీపా బాలు కథానాయిక. మోక్ష ఆర్ట్స్ బ్యానర్‌పై మయూర్ రెడ్డి బండారు నిర్మిస్తున్నారు. ఈ సినిమాకి 'మారెమ్మ' టైటిల్ ప్రకటించి, ఫస్ట్ లుక్ రిలీజ్ చేశారు మేకర్స్. "పవర్‌ఫుల్ రూరల్ గ్రామీణ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న చిత్రం 'మారెమ్మ'. మాధవ్‌ను ఫెరోషియస్ రగ్డ్ లుక్‌లో ప్రజెంట్ చేస్తున్నారు నాగరాజ్. ఈ పాత్ర కోసం ఆయన పూర్తిగా మేకోవర్ అయ్యారు" అని చిత్రబృందం పేర్కొంది. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఉమేష్ విలాసాగరం, క్రియేటివ్ ప్రొడ్యూసర్: కుశాల్ రెడ్డి కందాలా, కెమెరా: ప్రశాంత్ అంకిరెడ్డి, సంగీతం: ప్రశాంత్ ఆర్ విహారి.

## జిమ్‌కి వెళ్లడం మానేశాను.. బరువు తగ్గుకుంటూ వచ్చానంటున్న విద్యా బాలన్



సాధారణంగా బరువు తగ్గేందుకు చాలా మంది జిమ్‌కి వెళుతుంటారు. అయితే జమ్‌కి వెళ్లడం మానేసిన దగ్గర నుండి బరువు తగ్గుతూ వచ్చిందట. ఓ ప్రముఖ హీరోయిన్. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ అందాల నటి విద్యా బాలన్. ఆమె పద్మశ్రీ, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) జీవితం ఆధారంగా తెరకెక్కిన 'ఎన్టీఆర్ కథానాయకుడు' మరియు 'ఎన్టీఆర్ మహానాయకుడు' చిత్రాలో బసవతారకమ్మ పాత్రలో నటించి తెలుగు ప్రేక్షకులని ఎంతగానో అలరించింది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో విద్యా బాలన్ తన శరీర ఆకృతి గురించి మాట్లాడింది. కెరీర్ ఆరంభం నుంచి తాను అనేక విమర్శలు ఎదుర్కొందట. లావుగా ఉన్నావు, ఫిట్‌గా లేవు అనే విమర్శలు తీవ్రంగా ఎదుర్కొన్నట్టు చెప్పింది.ల అయితే వాటిని అధిగమించేందుకు కఠినమైన డైట్లు, జిమ్ సెషన్లు ప్రయత్నించిన, ఫలితం కనిపించలేదని పేర్కొంది.అయితే చివరికి చెన్నైకి చెందిన 'ఆమురా న్యూట్రిషన్ గ్రూప్' తో సంప్రదించగా, ఆమెకు బరువు సమస్య ఫాట్ వల్ల కాకుండా శరీరంలో ఏర్పడిన ఇన్‌ఫ్లమేషన్ వల్ల అని స్పష్టమైందట. వారి సూచనలతో ఏడాది పాటు ఎలాంటి వ్యాయామం లేకుండా కేవలం డైటింగ్ ద్వారా బరువు తగ్గానని విద్యా చెప్పింది. నేనెప్పుడూ లేనంత ఆరోగ్యంగా ఉన్నట్లు భావిస్తున్నాను అంటూ విద్యా బాలన్ చెప్పుకొచ్చింది. అయితే, తను పాటించిన పద్ధతి అందరికీ ఒకే ఫలితాన్ని ఇస్తుందని తాను చెప్పడం లేదని పేర్కొనడం కొసమెరుపు. 2003లో బెంగాలీ చిత్రం 'భలో థేకో' ద్వారా సినీరంగ ప్రవేశం చేసిన విద్యా బాలన్, 2005లో 'పరిణీతా' సినిమాతో హిందీ చిత్రరంగంలో అడుగుపెట్టింది. తర్వాతి కాలంలో ఆమె నటించిన 40కు పైగా చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. 2024లో విడుదలైన హర్రర్ కామెడీ 'భూల్ భూలయ్యా 3' లో మంజులికా, మల్లికా అనే రెండు విభిన్న పాత్రలతో ప్రేక్షకుల్ని అలరించింది. విద్యా బాలన్ తన నటనతోనే కాదు, స్పష్టమైన అభిప్రాయాలతో, ఆత్మవిశ్వాసంతో కూడిన వ్యక్తిత్వంతోనూ అభిమానుల దృష్టిని ఆకర్షిస్తూ ఉంటుంది. 46 ఏళ్ల విద్యా బాలన్ ఆరోగ్యంపై ఆమె తీసుకున్న చొరవ, బాడీ షేమింగ్‌కు ధీటుగా ఇచ్చిన సమాధానం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.

## అల్లు అర్జున్ సినిమాలో విలన్‌గా హాలీవుడ్ నటుడు విల్ స్మిత్?



పుష్ప 2 ది రూల్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత అల్లు అర్జున్ ఎలాంటి సినిమా చేస్తున్నాడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు బన్నీ సూపర్ అప్‌డేట్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. తమిళ దర్శకుడు అట్లీతో తన నెక్స్ట్ ప్రాజెక్ట్ చేస్తున్నాడు అల్లు అర్జున్. ఈ సినిమాకు సన్ పిక్చర్స్ అధినేత కళానిధి మారన్ నిర్మిస్తుండగా.. అల్లు అర్జున్ 22వ సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. ఈ మూవీ షూటింగ్ దాదాపు అమెరికాలో జరుపుకోబోతుంది. ఈ సందర్భంగా ఇప్పటికే అల్లు అర్జున్‌తో పాటు దర్శకుడు అట్లీ చిత్రయూనిట్ మొత్తం అమెరికాకు చేరుకుంది. ఈ సినిమాలో దీపికా పదుకొనే కథానాయికగా నటిస్తుండగా.. విలన్ రోల్‌కి సంబంధించి ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాలో హాలీవుడ్ స్టార్ నటుడు విల్ స్మిత్‌ను విలన్‌గా తీసుకుబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒకవేళ ఇదే నిజమైతే అల్లు అర్జున్ సినిమా పాన్ ఇండియా నుంచి ఇంటర్‌నేషనల్ వరకు వెళుతుంది. కాగా ఈ విషయంపై చిత్రబృందం నుంచి ప్రకటన రావాల్సి ఉంది. ఈ చిత్రంలో అల్లు అర్జున్ మూడు విభిన్న పాత్రల్లో కనిపించనున్నారని సమాచారం.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.